Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 152 | హైదరాబాద్ | శనివారం 25 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR




# నిబంధనలకు విరుద్ధంగా అక్రిడిటేషన్ల జారీకి కుట్ర

రాష్ట్రంలో జర్నలిస్టులకు సంబంధించి అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియ పూర్తి నిబంధనలకు విరుద్ధంగా జరుగుతోందని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ ఒక ప్రకటనలో ఆరోపించారు. అక్రిడిటేషన్ల జారీకి సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవో 252 అపహాస్యం పాలవుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

- జీవో 252 బుట్ట దాఖలు చేస్తున్నసమాచార శాఖ
- పెద్ద పత్రికలకు ఉదారత చిన్న పత్రికలపై వేటు
- జీవో ఇష్టం వచ్చినట్లు మార్చే అధికారం ఎవరిచ్చారు?
- జీవో ప్రకారం అక్రిడిటేషన్లు ఇవ్వకపోతే పోరాటం తప్పదు
- డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్

**కరీంనగర్, ఏప్రిల్, 24 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

ఒక సంఘానికి సంబంధించిన నేతల ఒత్తిళ్లకు తలవొగ్గిన సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు సాక్షాత్తు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తుంగలో తొక్కడం ఎంత మేరకు సమర్థనీయం కాదన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ కార్యాలయం జారీ చేసే అక్రిడిటేషన్లకు సంబంధించి జరిపిన సమావేశాలలో ప్రభుత్వ జీవోకు విరుద్ధంగా నిర్ణయాలు జరిగాయని, జీవోకు విరుద్ధంగా జారీ చేసే అక్రిడిటేషన్ల ప్రక్రియను అడ్డుకొని తీరుతామని ఆయన హెచ్చరించారు. అక్రిడిటేషన్ జీవో కచ్చితంగా అమలు చేయాల్సి ఉండగా, అందులో మార్పులు చేర్పులు చేసే అవకాశం, అధికారం రాష్ట్రస్థాయి అక్రిడిటేషన్ కమిటీకి, సమాచార శాఖ కమిషనర్ కు, మీడియా అకాడమీ చైర్మన్ కు లేదని కరుణాకర్ స్పష్టం చేశారు. అలా మార్పులు చేసే అవకాశం లేనప్పుడు రాష్ట్రస్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో జీవో కు విరుద్ధంగా నిర్ణయాలు ఎందుకు జరిగాయని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో అక్రిడిటేషన్ల ప్రక్రియ జీవో ఎంఎస్ 252 ఆధారంగానే జరుగుతున్నదా? అలా అయితే, ఏబీసీ/ పీఆర్జీఐ/ ఆర్ఎన్ఐ ఆమోదిత సర్క్యులేషన్ సర్టిఫికెట్లు లేని పెద్ద, మధ్యతరహా వార్తాపత్రికలకు అక్రిడిటేషన్లు ఎలా మంజూరు చేయబడుతున్నాయని, దీనిపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత సమాచార శాఖ అధికారులపైనే ఉందన్నారు. జీవో ఎంఎస్ 252లో పేర్కొన్న మార్గదర్శకాల ప్రకారం, పెద్ద పత్రికల కేటగిరి లోని దినపత్రికలు ఏబీసీ/ పీఆర్జీఐ/ ఆర్ఎన్ఐ సర్క్యులేషన్ సర్టిఫికేట్ సమర్పించకపోతే, ఏ ప్రాతిపదికన వాటికి అక్రిడిటేషన్లు ఇవ్వబడుతున్నాయో స్పష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెద్ద,మధ్యతరహా వార్తాపత్రికలతో పోలిస్తే చాలా తక్కువగా అక్రిడిటేషన్లు పొందుతున్న చిన్న వార్తాపత్రికలకు మాత్రమే సదరు జీవోను వర్తింప చేయడం చిన్న పత్రికలకు తీవ్ర అన్యాయం చేసినట్లేనని ఆయన అన్నారు. జీవో ఎంఎస్ 252లో పేర్కొన్న విధంగా సర్క్యులేషన్ 25000 కంటే ఎక్కువ ఉంటే ఏబీసీ/పీజీఆర్ఐ/ఆర్ఎన్ఐ ఆమోదిత ధృవీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందన్నారు. సదరు జీవోను ఉల్లంఘిస్తూ, అక్రిడిటేషన్ కమిటీ పెద్ద మరియు మధ్యతరహా వార్తాపత్రికలకు అక్రిడిటేషన్లను ఆమోదించినట్టుగా తమకు

- మిగతా 2వ పేజీలో

## తండ్రినే

# టార్గెట్ చేసిన తనయ!

## నేడు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ ప్రకటన

### మేడ్చల్‌లో భారీ ఏర్పాట్లు.. జనసమీకరణ.. ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు ఎత్తులు

### బీఆర్ఎస్ ఓటు బ్యాంకుపైనే కన్ను.. పార్టీ పేరు తెలంగాణ ప్రజా జాగృతి

**తెలంగాణ రాజకీయాల్లో కీలక మార్పు చోటు చేసుకోబోతోంది. బీఆర్ఎస్ అధినేత తనయ కల్వకుంట్ల కవిత తన సొంత పార్టీని ప్రకటించేందుకు మరికొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉంది. శనివారం మేడ్చల్ వేదికగా పార్టీ ఆవిర్భావ సభ నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ముందస్తుగానే తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ చూసినా కవిత భారీ కటౌట్లు, హోర్డింగ్‌లు కనిపించేలా చేస్తున్నారు. తన కొత్త పార్టీ అస్తిత్వాన్ని చాటుకోవడానికి కవిత ఆవిర్భావ సభను ఒక ప్రతిష్టాత్మక వేదికగా ఎంచుకున్నారు. కేసీఆర్ జగిత్యాల సభ కంటే రెట్టింపు జనాభాను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.**



**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

ఈ సభ ద్వారా తన రాజకీయ సత్తాను చాటి, రాష్ట్రంలో బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని భావిస్తున్నారు. అయితే, ఇంతకాలం బీఆర్ఎస్ తనయగా, జాగృతి అధ్యక్షురాలిగా ఉన్న కవిత ఎవరిని టార్గెట్ చేశారన్నదానిపై చర్చ జరుగుతోంది. కవిత తన రాజకీయ లక్ష్యం విషయంలో పూర్తి స్పష్టతతో రంగంలోకి దిగుతున్నారని, ఆమె వేస్తున్న అడుగులు.. ఆమె టార్గెట్ బీఆర్ఎస్‌ను దెబ్బతీయడమే అన్న భావన వ్యక్తమవుతోంది.

**టార్గెట్ బీఆర్ఎస్?**

బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత కవిత పూర్తిగా తండ్రి పార్టీపైనే ఫోకస్ పెట్టారు. పార్టీ నుంచి బయటకు వచ్చిన కవిత మొదట హరీశ్‌రావును టార్గెట్ చేశారు. తర్వాత తన సొంత అన్న కేటీఆర్‌పైనా విమర్శలు చేశారు. తండ్రి పేరు ఎత్తకున్నా మొత్తంగా బీఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తూ ఆమె తన కొత్త రాజకీయ దారిని వెతుక్కుంటున్నారు. కవిత ప్రకటించబోయే పార్టీ విధానాలు, చేరికలు అన్నీ బీఆర్ఎస్ పార్టీని బలహీనపరిచే దిశగానే సాగుతున్నట్లు కనిపిస్తోంది. పార్టీలో అసంతృప్తిగా ఉన్న ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని, తనతో గతంలో కలిసి పనిచేసిన కేడర్‌ను తనవైపు తిప్పుకోవడం ద్వారా బీఆర్ఎస్ పునాదులను కదిలించాలని ఆమె వ్యూహరచన చేస్తున్నారు. శనివారం జరగబోయే బహిరంగ సభలో బీఆర్ఎస్ వైఫల్యాలను, ప్రస్తుత నాయకత్వ ధోరణిని ఎండగట్టడం ఖాయంగా కనిపిస్తోంది. క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ బలహీనపడిన

- మిగతా 2వ పేజీలో




# 'ఆర్టీసీ' విలీనానికి ఓకే

## చర్చలు సఫలం.. రోడ్డెక్కనున్న ఆర్టీసీ బస్సులు

- 11% పీఆర్సీ, కార్మిక సంఘాల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్
- మిగతా డిమాండ్ల పరిష్కారానికి అంగీకరించిన ఆర్టీసీ యాజమాన్యం

హైదరాబాద్: ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనంతో పాటు, కార్మిక సంఘాల గుర్తింపునకు ప్రభుత్వం ఎట్టకేలకు అంగీకరించటంతో మూడు రోజులుగా సాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె ముగిస్తున్నట్టు కార్మిక సంఘాల నేతలు ప్రకటించారు. శుక్రవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్, లక్ష్మణ్‌కుమార్‌లతో కూడిన మంత్రుల బృందం ఆర్టీసీ కార్మికులతో సుదీర్ఘంగా చర్చించింది. 32 డిమాండ్లపై మంత్రులు చర్చించారు. కొన్నింటిపై సులువుగానే సమ్మతి రాగా, ప్రధాన డిమాండ్లపై మంత్రుల నుంచి సానుకూలత వ్యక్తం కాలేదు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, 2021, 2025 వేతన సవరణలు, ఆర్టీసీలో కార్మిక సంఘాల పునరుద్ధరణ.. ఈ మూడు డిమాండ్లపై ప్రతిష్టంభన నెలకొంది. చివరకు అర్ధరాత్రి సమయంలో వీటికి మంత్రులు ఓకే చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో మూడొంతులు పూర్తయిన... ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీన ప్రక్రియను పూర్తి చేసేందుకు అంగీకరించారు. 2021 వేతన సవరణకు సంబంధించి ఏడు శాతంతో మొదలై చివరకు 10 శాతం మేరకు మంత్రులు ప్రతిపాదించిన ఫిట్‌మెంట్‌కు కార్మిక సంఘాల నేతలు సమ్మతించారు. కార్మిక సంఘాలను పునరుద్ధరించి ఎన్నికలు జరిపేందుకు కూడా మంత్రులు అంగీకరించారు. మిగతా డిమాండ్లను ఆర్టీసీ

- మిగతా 2వ పేజీలో



# మున్నూరు కాపులపై కాంగ్రెస్ కుట్ర

## కుల జనాబా తగ్గింపు ఆస్తిత్వానికి ప్రమాదం.. రీ సర్వేకు కాపుల డిమాండ్

**రంగారెడ్డి, ఏప్రిల్ 24 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

మున్నూరు కాపుల జనాభా సంఖ్య తగ్గింపుతో వారి రాజకీయ,సామాజిక ప్రయోజనాలను కొల్లగొట్టేందుకు కుట్రలు చేస్తున్నారని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మున్నూరు కాపు జనాభా లెక్కలను సరిచేయాలని అందుకు రీ సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, మున్నూరు కాపు రాష్ట్ర సంఘం తీర్మానించింది. మున్నూరు కాపు పటేల్ ఆత్మగౌరవానికి భంగం కలిగితే సహించేది లేదని, ప్రతీ పటేల్ చైతన్యమై ప్రభుత్వ కుట్రలను తిప్పికొడతారని పలువురు వక్తలు స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరుకపులు ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించడం, ఆత్మగౌరవ భవన నిర్మాణం, జిల్లా సదస్సుల నిర్వహణ కోసం సమావేశమయ్యారు. సంఘం ఆధ్వర్యంలో అన్ని జిల్లాల వారీగా భవిష్యత్తులో చేపట్టబోయే రాష్ట్ర స్థాయి కార్యాచరణ అమలు కోసం ఇంచార్జీల నియామకం చేపట్టారు. శుక్రవారం చందానగర్ లోని సుప్రజా హోటల్లో, రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టశీ పురుషోత్తం పటేల్ అధ్యక్షతన జరిగిన 33 జిల్లాల అధ్యక్షులు, ఇన్చార్జిల శిక్షణా శిబిరం సమావేశంలో పలువురు ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభా లెక్కల సేకరణ కోసం జిల్లా అధ్యక్షులు, ఇన్చార్జిలు వెంటనే కార్యాచరణ రూపొందించాలని తీర్మానించారు. కోకాపేటలో ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో భవన నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన

- మిగతా 2వ పేజీలో



# బెంగాల్ ఫైల్స్ బయటపెడతాం

## మహిళలపై ప్రభుత్వ అరాచకాలను బహిర్గతం చేస్తాం

### ఇది మోదీ గ్యారంటీ.. ఫలితాలొచ్చాక టీఎంసీ గూండాలు దాక్కోడానికి రాష్ట్రంలో చోటే ఉండదు

### ఆర్జీకర్ బాధితురాలిని తల్లికి దూరం చేసింది

### బెంగాల్‌లో ఎన్నికల ప్రచార సభల్లో మమత సర్కార్‌పై ప్రధాని మోదీ విమర్శల జడి

కోల్‌కతా: పశ్చిమబెంగాల్ రెండో దశ ఎన్నికల ప్రచారసభల్లో మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్ పాలనపై ప్రధాని మోదీ విమర్శల నిప్పులు కురిపించారు. శుక్రవారం నార్త్ 24 పరగణాల జిల్లా, జాదవ్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని బారూయ్‌పూర్, డమ్‌డమ్ లోక్‌సభ నియోజకవర్గంలోనే

- మిగతా 2వ పేజీలో



# యుద్ధంలో అణ్వాయుధాలు వాడబోం

### ఇరాన్‌కు సమయం మించిపోతోంది

### ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య కాల్పుల విరమణ మరో మూడు వారాలు పొడిగింపు: ట్రంప్

### నరకకూపం వ్యాఖ్యలపై అమెరికా యూటర్న్

వాషింగ్టన్/న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో అణ్వాయుధాలు ఉపయోగించబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. అయి తే తమతో

- మిగతా 2వ పేజీలో

# తండ్రినే టార్గెట్ చేసిన తనయ!?

(మొదటి పేజీ తరువాయి)

చోట తన పట్టును పెంచుకోవాలని చూస్తున్నారు. బీఆర్ఎస్ ఓటు బ్యాంకు చెల్లాచెదురైతే, అది కాంగ్రెస్‌కో లేదా బీజేపీకో వెళ్లకుండా తన కొత్త పార్టీ ఒక షెల్టర్‌లాగా ఉపయోగపడాలని ఆమె ఆశిస్తున్నారు. ఈ వ్యూహం గనుక పారితే, బీఆర్ఎస్ ఉనికికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ఒక రకంగా చెప్పాలంటే, బీఆర్ఎస్ పునాదుల మీదనే తన రాజకీయ సౌధాన్ని నిర్మించుకోవాలని కవిత గట్టి నిర్ణయానికి వచ్చారు. ఇది కచ్చితంగా గులాబీ దళానికి ఒక హెచ్చరిక లాంటిదే. జగిత్యాల సభతో జోష్ మీదున్న బీఆర్ఎస్‌కు ఈ పరిణామాలు కొంత నిరాశపరుస్తున్నాయి.

### పార్టీ పేరు తెలంగాణ ప్రజాజాగృతి?

అమరవీరుల ఆశయ సాధన కోసం- సంపూర్ణ తెలంగాణ వికాసం కోసం కొత్త రాజకీయ శక్తిగా వస్తున్నామంటూ కల్వకుంట్ల కవిత ఇప్పటికే ప్రకటించారు. అయితే, కవిత పార్టీ పేరు ఇదే అని ప్రచారం జరుగుతోంది. ఆమె తన కొత్త పార్టీకి తెలంగాణ ప్రజాజాగృతి పార్టీగా నామకరణం చేసినట్లుగా తెలుస్తోంది. ఇదే పేరును ఈనెల 25న జరిగే ఆవిర్భావసభలో ప్రకటిస్తారని తెలంగాణ జాగృతి సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఇన్నాళ్లు ఓ సంస్థగా ఉన్న తెలంగాణ జాగృతి రాజకీయ శక్తిగా రూపాంతరం చెందుతోందని ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో ఇప్పటికే ప్రజల్లో రిజిస్టర్ అయిన తెలంగాణ జాగృతికి ప్రజలను కలుపుతూ తెలంగాణ ప్రజా జాగృతి పార్టీగా ఫిక్సైనట్లుగా తెలుస్తోంది.

# నిబంధనలకు విరుద్ధంగా అక్రిడిటేషన్ల జారీకి కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం ఉందన్నారు. జీవో ఎంఎస్ 252ను ఉల్లంఘించి, దానికి వ్యతిరేకంగా ఆమోదాలు ఇచ్చే అధికారం అక్రిడిటేషన్ కమిటీకి ఉందా? అని ఆయన ప్రశ్నించారు. జీవో ఎంఎస్ 252లో పేర్కొన్న విధంగా సర్క్యులేషన్ సర్టిఫికేట్‌ను ధృవీకరించుకోకుండా, పెద్ద మరియు మధ్యతరహా వార్తాపత్రికలకు ఏ ప్రాతిపదికన అక్రిడిటేషన్ ఇస్తున్నారని ప్రశ్నించారు. కొన్ని పెద్ద,మధ్యతరహా వార్తాపత్రికలు డీఏవీపీ/సీబీసీలో అతి తక్కువ సర్క్యులేషన్‌ను చూపిస్తూ, సమాచార శాఖలో మాత్రం ప్రకటనల రేట్లు, అక్రిడిటేషన్ ప్రయోజనాల కోసం అంతకు పెద్ద సంఖ్యలో సర్క్యులేషన్ వివరాలు చూపిస్తున్నాయన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఏజెన్సీలకు వేర్వేరు సర్క్యులేషన్‌ను చూపిస్తూ మోసం చేస్తున్న పత్రికల విషయంలో సమాచార శాఖ నిబంధనలు ఎందుకు పాటించడం లేదని ఆయన అన్నారు.

# యుద్ధంలో అణ్వాయుధాలు వాడబోం

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందానికి రావాలని.. సమయం మించిపోతోందని ఆ దేశాన్ని హెచ్చరించారు. ఇజ్రాయెల్, లెబనాన్‌పై కొనసా గుతున్న కాల్పుల విరమణ మరో మూడు వారాలు పొడిగించారు. ఇంకో పక్క తను చేసిన నరకకూపం వ్యాఖ్యలపై ట్రంప్ యూ టర్న్ తీసుకున్నారు.భారత్ ఎంతో గొప్ప దేశమని అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నట్లు ఢిల్లీలోని ఆ దేశ రాయబార కార్యాలయం పేర్కొంది. వైట్‌హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ట్రంప్ మాట్లాడారు. ఇరాన్‌తో యుద్ధంలో అణ్వాయుధాలు వాడే ప్రణాళిక తనకు లేదని చెప్పారు. తాను ఎందుకు అణ్వాయుధాన్ని ఉపయోగిస్తాను? అది లేకుండానే సంప్రదాయ యుద్ధ పద్ధతుల్లో తాము వారిని ఇప్పటికే సర్వనాశనం చేశాం. తాను దాన్ని ఉపయోగించను. అణ్వాయుధాన్ని ఉపయోగించడానికి ఎవరినీ, ఎప్పటికీ అనుమతించకూడదని ట్రంప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా టెహ్రాన్‌తో ఒప్పందానికి తాను తొందరపడటం లేదని స్పష్టం చేశారు. తక్షణ పరిష్కారం కంటే స్థిరమైన, దీర్ఘకాలిక ఒప్పందం పైనే దృష్టి సారించినట్లు తెలిపారు. ఇటీవల ముగిసిన రెండు వారాల కాల్పుల విరమణలో ఇరాన్ తన ఆయుధ వ్యవస్థలను పునరుద్ధరించుకొని ఉండవచ్చని చెప్పారు. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ఇరాన్‌కు సమయం మించిపోతోందని హెచ్చరిస్తూ ట్రంప్ ట్రూత్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. 'నాకు చాలా సమయం ఉంది. కానీ ఇరాన్‌కు లేదు. సమయం మించిపోతోంది. ఇరాన్ సైన్యం కుప్పకూలిపోయింది. వారి నాయకులు ఇక మనతో లేరు. దిగ్బంధనం పటిష్టంగా ఉంది. ఇకనుంచి పరిస్థితి మరిం త దారుణంగా ఉంటుంది' అని ఆయన పోస్టు చేశారు. ఇటీవల ఇరాన్ జెండా ఉన్న ఉన్న ఓ వాణిజ్య నౌకను అమెరికా సీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఆ నౌకలో చైనా నుంచి ఇరాన్‌కు వెళు తున్న బహుమతి ఉందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఆ బహుమతి ఏంటనే విషయాన్ని వెల్లడించేందుకు ఆయ న నిరాకరించారు. అది అత్యంత రహస్యమైనదని పేర్కొన్నారు. ఇరాన్ నౌకలపై విధించి న దిగ్బంధనాన్ని అద్భుతమని కొనియాడారు. గల్ఫ్ దేశాలను లక్ష్యంగా చేసుకో వడం, హోర్ముజ్ జలసంధిలో సీ మైన్స్ పెట్టి ఇరాన్ పెద్ద తప్పు చేసిందన్నారు. మరోపక్క ఇజ్రాయెల్- లెబనాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణను మరో మూడు వారా లు పొడిగిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు.

# 'ఆప్'కు షాక్

### బీజేపీలోకి ఏడుగురు ఎంపీలు.. ఆపార్టీ జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కలిసిన రాఘవ్ చడ్డా

ఢిల్లీ, ఏప్రిల్ 24: ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చడ్డా పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం మీడియా సమావేశంలో రాజీనామా ప్రకటించిన చడ్డా, సందీప్ సింగ్, అశోక్ మిట్టల్‌తో కలిసి నేరుగా ఢిల్లీలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కలిశారు. ఈ సందర్భంగా నితిన్ నబీన్ పార్టీలో చేరడాన్ని ఆహ్వానించారు. వారికి స్వీట్లు తినిపించారు. అంతకుముందు మీడియా సమావేశం లో మాట్లాడిన రాఘవ్ చడ్డా ఆమ్ ఆద్మీ పా ర్టీ ఆదర్శాలను పక్కనపెట్టిందన్నారు. దీంతో ఆ పార్టీ నుంచి దూరం వెళుతున్నానని చెప్పారు. తనతోపాటు హర్భజన్ సింగ్, రాజేంద్ర గుప్తా, స్వాతిమాలివాల్, సందీప్ పాఠక్, విక్రమ్ జిత్ సహానీ, అశోక్ మిట్టల్ ఉన్నారని ప్రకటించారు. 2/3 రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆప్‌ను బీజేపీలో విలీనం చేస్తున్నట్లు చడ్డా చెప్పారు. పార్టీకి తన రక్తం ధారపోశానన్నారు. చెమటోడ్చి పనిచేసి ఉన్నతస్థాయికి తీసుకువచ్చానని పేర్కొన్నారు. సిద్ధాంతాలు, విలువల కోసం 15 ఏళ్లుగా పార్టీ ఉన్నతికి పాటుపడ్డానని చెప్పారు. గత కొన్నేళ్లుగా ఆ సిద్ధాంతాలు, విలువలను పార్టీ కోల్పోయిందని చెప్పారు. అందుకే ఇక పార్టీలో ఇమడలేక వేరు పడుతున్నానని, ప్రజలకు మరింత దగ్గరవుతా నని ప్రకటించారు. ఈ ప్రకటనతో ఆప్‌లో అలజడి మొదలైంది. ఆప్‌లో పదిమంది రాజ్యసభ సభ్యులుండగా వారిలో ఏడుగురు పంజాబ్, ముగ్గురు ఢిల్లీకి చెందినవారు. పార్టీని వీడిన అనంతరం సంజయ్ సింగ్, ఎన్డీ గుప్తా (ఢిల్లీ), బల్బీర్‌సింగ్ (పంజాబ్)లు మాత్రమే మిగిలారు. పంజాబ్ సీఎం భగవంత్‌మాన్ మాట్లాడుతూ.. బీజేపీ పంజాబ్‌కు ద్రోహం చేసిం దని, శరద్ పవార్, శివసేన (యూబీటీ), కాంగ్రెస్ విషయంలో కూడా ఇదే విధానాన్ని అవలంభించారని విమర్శించారు. పంజాబ్‌లో బీజేపీకి ఎలాంటి పట్టులేకపోవడంతో ఇలాంటి దుశ్చర్యలకు దిగుతుందని మండిపడ్డారు. ఇక బీజేపీలో చేరుతున్న ఆ ఏడుగురు ఎంపీలు పంజాబ్‌కు ప్రాతినిధ్యం వహించరని, వారు ద్రోహులని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ మాట్లాడుతూ.. పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌ను ఎదుర్కోలేక బీజేపీ ఆపరేషన్ లోటస్‌ను ప్రారంభించిందని ఆరోపించారు. పంజాబ్‌కు మంచిచేస్తుంటే బీజేపీ అడ్డుకోవడానికి చూస్తుందని విమర్శించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను ప్రజలు పంజాబ్ ప్రజలు ఎప్పటికీ క్షమించరని, పరిపాలనా యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ప్రజలు ఈ విషయాన్ని, ఏడుగురు ఎంపీలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్‌లో వారికి బుద్ధి చెప్పాలన్నారు. ఆప్ అధినేత, మాజీ సీఎం కేజ్రీవాల్ సోషల్ వేదికగా స్పందించారు. పంజాబ్‌కు బీజేపీ మరోమారు ద్రోహం చేసిందన్నారు.

# బెంగాల్ ఫైల్స్ బయటపెడతాం

(మొదటి పేజీ తరువాయి)



పానీహటిల్లో ఎన్నికల ప్రచారర్యాలీల్లో మోదీ ప్రసంగించారు. "టీఎంసీ అంటేనే మహిళా వ్యతిరేక పార్టీ. న్యాయం కావాలని బెంగాలీ మహిళలు అడిగితే టీఎంసీ ప్రభుత్వం ఇల్లుదాటి బయటకు రాకండి అని ఉచిత సలహాలు పడేస్తుంది. మేం అధికారంలోకి రాగానే టీఎంసీ ప్రభుత్వం మహిళలపై చేసిన అకృత్యాలు, ప్రజలపై దౌర్జన్యం, దోపిడీ సంబంధిత ప్రతి ఫైల్‌ను బయటపెడతాం. మహిళలపై అరాచకాల ప్రతి ఫైల్‌ను తెరుస్తాం. న్యాయం చేస్తాం. ఇది మోదీ గ్యారంటీ"అని మోదీ అన్నారు. "తొలిదఫా ఎన్నికల్లో పోలింగ్‌శాతం భారీస్థాయిలో నమోదైంది. ఇది టీఎంసీ సాగించిన మహా ఆటవిక పాలన అంతంకాబోతోందనడానికి సూచిక. ఇది టీఎంసీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలంటూ బీజేపీ చేసిన ప్రచారానికి దక్కిన భారీ మద్దతు. 3.6 కోట్ల మంది ఓటర్లు ఏకంగా 93 శాతం పోలింగ్ నమోదుచేసి రాష్ట్రంలో మార్పురాబోతోందని స్పష్టంచేశారు"అని మోదీ అన్నారు. కొన్ని నెలల క్రితం ఆర్జీకర్ బోధనాస్పత్రిలో వైద్యురాలి హత్యాచార ఘటనను మోదీ గుర్తుచేశారు. "తన కూతురు వైద్యురాలిగా మారేందుకు ఒక తల్లి ఎంతగానో శ్రమించింది. రాష్ట్రంలోని టీఎంసీ ప్రభుత్వం ఆ కుమార్తెను తల్లికి దూరం చేసింది. మేం ఆ అత్యాచార బాధితురాలి తల్లి రత్నా దేబ్‌నాథ్‌ను పానిహటీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చాం. సందేశ్‌ఖాలీ అరాచకాల బాధితుల్లో ఒక మహిళను సైతం అభ్యర్థిగా బరిలో నిలిపాం. మమతా బెనర్జీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజాస్వామ్య దేవాలయాలను నేలమట్టం చేసింది. ఓటర్లు కదిలొచ్చి స్వయంగా మళ్లీ బ్యాలెట్ ఓట్ల ద్వారా ఆ ఆలయాలను పునర్‌నిర్మిస్తున్నారు. తొలి దశ పోలింగ్‌లో భారీ ఓటింగ్‌తో ఇది మొదలైంది. రెండో దశ పోలింగ్‌తో నిర్మాణం సంపూర్ణమవుతుంది. అప్పుడు మేం గెలిచి ప్రజాస్వామ్య ఆలయంపై విజయపతాక ఎగరేస్తాం.

ఓటింగ్ వరద చూసి టీఎంసీ నేతలు వణికిపోతున్నారు. కోపంతో ఓటర్లు, బీజేపీ కార్యకర్తలను టీఎంసీ గూండాలు బెదిరిస్తున్నారు. తొలిదఫా ఎన్నికల ఓటింగ్ అధికార పార్టీ ఓటమిని కళ్లకు కట్టింది. మే 4వ తేదీన ఫలితాలొస్తాయి. అప్పుడు టీఎంసీ గూండాలకు రాష్ట్రంలో దాక్కోడానికి చోటే ఉండదు. మార్పు కావాల్సిందే... బీజేపీ సర్కార్ రావాల్సిందే అని బెంగాల్ ప్రతిధ్వనిస్తోంది"అని మోదీ అన్నారు.

### ఇది పోరాటాల గడ్డ..

"ఎన్నికలు అనేవి అతిపెద్ద సైద్ధాంతిక పోరాటం. పశ్చిమబెంగాల్ అనేది పోరాటాల గడ్డ. ధైర్యవంతుల అడ్డా. దాస్యశృంఖలాలు తెంపాలంటే రక్తం ధారపోయండి మీకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సిద్ధింపజేస్తానని నేతాజీ సెలవిచ్చారు. ఇప్పుడు బెంగాల్‌లో మరో విప్లవం రావాల్సిన తరుణమొచ్చింది. మీ ఓటుతోనే ఈ విప్లవం సుసాధ్యం. ఏళ్ల కష్టాలను బీజేపీ ఒక్క దెబ్బతో తొలగించబోతోంది. భయం, అవినీతి, సిండికేట్ పాలన, మహిళలపై దౌర్జన్యాలు, నిరుద్యోగం, బలవంతపు వలసలు, చొరబాటుదారుల ఆక్రమణల నుంచి బీజేపీ శాశ్వత పరిష్కారం చూపిస్తుంది"అని మోదీ హామీ ఇచ్చారు. 'మీ సోదరుడిగా చెబుతున్నా. మహిళల భద్రతే మాకు అత్యంత ముఖ్యం. బెంగాల్‌లో మహిళా శక్తే ఈ రాష్ట్రంలో నూతన శకాన్ని లిఖించబోతోంది'అని అన్నారు.

### దశాబ్దానికి మించి దారుణ దోపిడీ

"గత 15 ఏళ్లుగా మమతా బెనర్జీ పార్టీ రాష్ట్రాన్ని దోచుకుంటోంది. అవినీతి, చొరబాట్లతో రాష్ట్రం పరువు తీస్తోంది. బొగ్గు, ఇసుక, రేషన్, చిట్‌ఫండ్ ఇలా ప్రతిదాంట్లో కుంభకోణాలుచేశారు. అవినీతి మరకలు అంటని రంగమే లేదు. ఉన్నత విద్యా ప్రమాణాలతో భాసిల్లిన జాదవ్‌పూర్ వర్సిటీ వంటి ప్రతిష్టాత్మకవర్సిటీలను రాజకీయ క్రీడాస్థలిగా మార్చేసింది. విద్యార్థులతో బలవంతంగా ధర్నాలు, నిరసన ర్యాలీలు చేయిస్తున్నారు. ఇలాంటి దారుణాలకు మేం వచ్చాక చరమగీతం పాడుతాం. చిన్న దుకాణదారులు మొదలు పెద్ద వ్యాపారులదాకా, ట్యాక్సీ డ్రైవర్లు మొదలు రిక్షావాలాలదాకా, ప్రభుత్వ ఉద్యోగులు మొదలు పోలీస్‌లదాకా అందరూ ధైర్యంగా కమలదళానికి దన్నుగా నిలుస్తున్నారు. ఉపాధ్యాయులు, న్యాయవాదులు, వైద్యులు సైతం బీజేపీకే మద్దతు పలుకుతున్నారు. తొలిదఫాలో తొలిసారి ఓటేసిన వాళ్లూ మాకే అండగా నిలబడ్డారు. ఇక మీవంతు"అంటూ యువ ఓటర్లకు మోదీ పిలుపునిచ్చారు.

### హూగ్లీలో మోదీ పడవ షికారు

ఎన్నికల ప్రచారం కోసం కోల్‌కతాకు వచ్చిన మోదీ అక్కడి ప్రిన్సిప్ ఘాట్‌కు చేరుకుని హూగ్లీ నదిలో కొద్దిసేపు బోటు షికారు చేశారు. అక్కడి రమణీయమైన దృశ్యాలను వెంటతీసుకొచ్చిన తమ కెమెరాలో బంధించారు. గంగానదికి హూగ్లీ ఉపనది. "గంగానది అనేది ప్రతి ఒక్క బెంగాలీ మదిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుంది. బెంగాల్ ఆత్మలో గంగానదీ సజీవంగా పారుతుంది. యావత్ మానవ నాగరికత స్ఫూర్తిని ఈ పవిత్రనదీజలాలు వెంటతీసుకొచ్చాయి. ఈరోజు ఉదయం కోల్‌కతాలో హూగ్లీ నది హొయలను నా కెమెరా కంటితో చూశా. కొన్ని జ్ఞాపకాలను ఫొటోలుగా కెమెరాలో బంధించా. విద్యాసాగర్ సేతు, ప్రఖ్యాత హౌరా వంతెనను పడవలో ప్రయాణిస్తూ దగ్గర్నుంచి తిలకించి ముగ్ధుడినయ్యా. హూగ్లీ నదీతీరంలో కాసేపు గడిపి గంగామాత రుణం తీర్చుకునే సదవకాశం సంపాదించా"అని అన్నారు. తాను తీసిన ఫొటోలను తర్వాత మోదీ తన సామాజిక మాధ్యమ 'ఎక్స్'ఖాతాలో పోస్ట్‌చేశారు. మోదీ తన పడవలో షికారుకు రావడంతో పడవనడిపే గౌరంగా బిశ్వాస్ ఆనందం వ్యక్తంచేశారు. "ప్రధాని రాబోతున్నారని నాకు ముందస్తుగా ఎవరూ చెప్పలేదు. హఠాత్తుగా అధికారులు వచ్చి షికారుకు వస్తావా? అని అడిగారు. సరేనన్నా. హఠాత్తుగా మోదీ వచ్చి పడవలో కూర్చున్నారు. గంటసేపు నదిలో తిప్పా. రూ.1,000 ఇచ్చారు"అని బిశ్వాస్ వెల్లడించారు.

# 'ఆర్టీసీ' విలీనానికి ఓకే

(మొదటి పేజీ తరువాయి)




బోర్డు, ఎండీ ఆధ్వర్యంలో పరిష్కరిస్తారని మంత్రులు పేర్కొనటంతో కార్మిక సంఘాల సమ్మె విరమణకు అంగీకరించాయి. దీంతో బుధవారం తెల్లవారుజాము నుంచి శుక్రవారం వరకు జరిగిన సమ్మె ముగిసింది. శనివారం ఉదయం మొదటి షిఫ్ట్ నుంచి బస్సులు యథావిధిగా రోడ్డెక్కుతాయని ప్రకటించారు.

### విలీనమే ప్రధాన డిమాండ్...

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని నిర్ణయించి ప్రక్రియ ప్రారంభించింది. అప్పటికే ఆంధ్రప్రదేశ్ ఈ విలీన ప్రక్రియ జరగ్గా, తెలంగాణలో మాత్రం జరగలేదు. కార్మిక సంఘాల నుంచి కూడా పెద్దగా డిమాండ్ లేకపోవటంతో దాని ఊసే లేదు. కానీ ఎన్నికలకు ముందు నాటి ప్రభుత్వం ఉన్నట్టుండి ఆ ప్రక్రియ ప్రారంభించింది. గవర్నర్ ఆమోదంతో గెజిట్ నోటిఫికేషన్ కూడా జారీ అయ్యింది. అపాయింటెడ్ డేట్ ప్రకటించకుండా, విలీన ప్రక్రియ ఎలా జరగాలో తేల్చే పేరుతో ప్రభుత్వం సీనియర్ అధికారుల కమిటీ ఏర్పాటు చేసింది. ఆ వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ జారీ కావటంతో ఆ ప్రక్రియ ఆగిపోయింది. అప్పటి నుంచి కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తున్నా... ప్రభుత్వం మాత్రం దాని ఊసెత్తలేదు. ఎన్నికల సందర్భంగా, ఆ ప్రక్రియను పూర్తి చేస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పినా, అధికారంలోకి వచ్చ?చన తర్వాత మాత్రం పట్టించుకోలేదు. చివరకు కార్మిక సంఘాలు సమ్మెకు దిగటం, సమ్మె రెండో రోజే ముగ్గురు కార్మికులు ఆత్మహత్యలకు యత్నించటం, అందులో డ్రైవర్ శంకర్‌గౌడ్ మృతి చెందటంతో ప్రభుత్వం దిగి వచ్చ?చంది. చాలా దీర్ఘకాల డిమాండ్లను పరిష్కరిస్తూ వచ్చ?చనా, కార్మిక సంఘాలు సమ్మెకు దిగటాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం తొలుత కఠినంగానే వ్యవహరించాలని భావించింది. కానీ, శంకర్‌గౌడ్ ఆత్మహత్య, మరో ఇద్దరు కార్మికుల ఆత్మహత్య యత్నంతో ప్రభుత్వం తీరు మార్చుకుంది.

### 13 గంటల పాటు చర్చలు...

ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలతో సమ్మె పరిష్కార చర్చలు ఏకంగా 13 గంటలపాటు సాగాయి. శుక్రవారం ఉదయం 11.30కు తొలుత ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్‌రాజ్, దానకిశోర్, ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డిలతో కూడిన అధికారుల కమిటీ సచివాలయంలో కబేటీ అయింది. నాలుగు రోజుల క్రితం ఇదే కమిటీతో జరిగిన చర్చలు విఫలమైన విషయం తెలిసిందే. ఆ చర్చలు విఫలమైన మరుసటిరోజు తొలి షిఫ్టు నుంచే సమ్మె మొదలైంది. శుక్రవారం ఈ కమిటీతో చర్చలు మధ్యాహ్నం భోజన విరామ సమయం వరకు జరిగాయి. భోజనానంతరం మధ్యాహ్నం మూడున్నర గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్, లక్ష్మణ్‌కుమార్‌లతో ప్రారంభమయ్యాయి. ఏకబిగిన ఆ చర్చలు అర్ధరాత్రి 12.30 వరకు కొనసాగటం విశేషం. తొలుత రెండు జేఏసీల ప్రతినిధులతో, ఆ తర్వాత సంఘాల వారీగా, మధ్యలో జేఏసీ ప్రతినిధుల వారీగా చర్చలు జరిపారు. కొద్దిసేపు మంత్రులు వారిలోవారు విడిగా చర్చించుకోగా, కార్మిక సంఘాల నేతలు వారిలో వారు చర్చించుకున్నారు. ప్రధాన డిమాండ్లపై సయోధ్య కుదరకపోవటం, వేతన సవరణ ఫిట్‌మెంట్ శాతం మీద ఏకాభిప్రాయం రాకపోవటంతో చర్చల్లో అర్ధరాత్రి వరకు ప్రతిష్టంభన కొనసాగింది. చివరకు రాత్రి 12.30కు సయోధ్య కుదరటంతో సమ్మె విరమణ ప్రకటన చేశారు. అయితే ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు చర్చల ప్రణాళిక వెనుక..శంకర్‌గౌడ్ అంత్యక్రియలకు ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు హాజరు కావొద్దన్నదేనన్న చర్చ నడుస్తోంది. నేతలు అంత్యక్రియలకు వెళితే అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొని, అది రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ సమ్మెపై ప్రభావం చూపుతుందన్నది ప్రభుత్వ అనుమానమన్న చర్చ కార్మిక సంఘాల్లో జరుగుతోంది.

# ముత్తోజిపేటలో టెన్షన్

- ఆసుపత్రిలో చికిత్సపొందుతూ ఆర్టీసీ డ్రైవర్ కోలా శంకర్‌గౌడ్ కన్నుమూత
- బందోబస్తు మధ్య ముత్తోజిపేటకు పార్థివదేహం
- నర్సంపేట డిపో వద్దకు తరలింపునకు తీవ్రయత్నం
- పరిస్థితి ఉద్రిక్తం.. నిలువరించిన పోలీసులు
- రూ.10 లక్షలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ప్రకటించిన ప్రభుత్వం..
- ఎమ్మెల్యే మాధవరెడ్డి రూ. 5 లక్షల సాయం..

మహబూబాబాద్, ఏప్రిల్ 24 : ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో మనస్థాపానికి గురై వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపో ఎదుట గురువా రం ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు యత్నించిన డ్రైవర్ కోలా శంకర్‌గౌడ్ కంచన్‌బాగ్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ సంఘటన ఆర్టీసీ కార్మికుల్లో తీవ్ర కలకలం రేపింది. కంచన్‌బాగ్‌లోని అపో లో ఆసుపత్రిలో వైద్య నిపుణుల సమక్షంలో శంకర్‌గౌడ్ పార్థివదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం పోలీసులు శంకర్‌గౌడ్ పార్థివదేహాన్ని భారీ బందోబస్తు మధ్య అంబులెన్స్‌లో నేరుగా శంకర్‌గౌడ్ స్వగ్రామమైన నర్సంపేట మండలం ముత్తోజిపేటకు తీసుకొచ్చారు. అయితే ఆర్టీసీ కార్మి కులు, విపక్ష పార్టీల నేతలు శంకర్‌గౌడ్ పార్థివదేహాన్ని నర్సంపేట ఆర్టీసీ డిపో ఎదుట కొంతసేపు ఉంచి, నివాళులు అర్పించిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించాలని పట్టుబట్టారు. భారీగా మోహరించిన పోలీసులు అందుకు నిరాకరించారు. అయితే శం కర్‌గౌడ్ కుటుంబాన్ని పరామర్శించేందుకు కేంద్రమంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ నేతలు, రాష్ట్ర నలుమూలల నుంచి ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు నర్సంపేటకు తరలివస్తున్నారని తెలుసుకున్న వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, పరిస్థితి మరింత ఉద్రిక్తతకు దారితీసే అవకా శాలు ఉన్నాయని పోలీసులను అప్రమత్తం చేశారు. దీంతో నర్సంపేటకు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నేతలు రాకుండా పోలీసులు ఎక్కడికక్కడే నిలువరించారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌ని నర్సంపేట పట్టణానికి కొద్ది దూరంలోని మహేశ్వరం వద్ద అడ్డుకున్నారు. కాన్వాయ్‌తో కాకుండా కేవలం ఒక వాహనంలోనే వెళ్లాలని పోలీసులు కోరగా మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. శంకర్‌గౌడ్ పార్థివదేహాన్ని సందర్శించేందుకు వెళ్తుంటే అడ్డుకో వడం సరికాదని పోలీసుల తీరును మంత్రి తప్పుపట్టారు. చివరకు పోలీసులు మంత్రి సంజయ్‌ని ముత్తోజిపేట వెళ్లడానికి అనుమతించడంతో ఆయన ముత్తోజిపేటకు చేరుకొ ని శంకర్‌గౌడ్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# మున్నూరు కాపులపై కాంగ్రెస్ కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టాలని అందుకోసం ప్రతి మున్నూరు కాపును గ్రామస్థాయి నుండి కదిలించాలని తీర్మానించారు. కార్యక్రమంలో... రాష్ట్ర జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి.ప్రకాష్ మాట్లాడుతూ.. అన్ని జిల్లాలలో జిల్లా సదస్సులు నిర్వహించి మన లెక్కలు మనమే చేసుకొని ప్రభుత్వానికి నివేదిక సమర్పించి గెజిట్లో మన లెక్కలు చేర్చుకోవాలని చెప్పారు సీనియర్ జర్నలిస్ట్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, సంఘం సలహాదారు రమేష్ హజారి పటేల్ మాట్లాడుతూ.. ఈ దేశంలో ప్రజలు కులాలుగా గుర్తించబడుతుండం వల్ల కుల అస్తిత్వమే వ్యక్తుల అస్థిత్వంగా పరిణమించిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి మున్నూరుకాపు బిడ్డ అందరిలాగానే తమ కుల అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన చారిత్రక సందర్భంలో ఉన్నామన్నారు. అందుకు గ్రామస్థాయి నుండి కుల సమాజాన్ని చైతన్య పరచాలని, బోధించు సమీకరించు పోరాడు అనే అంబేద్కర్ ఆశయాలను అనుసరించి సంఘం కార్యాచరణ రూపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టం పురుషోత్తం పటేల్ మాట్లాడుతూ గ్రామ మండల జిల్లా స్థాయి నుండి సంఘాలను బలోపేతం చేస్తూ ట్రస్ట్ భవన నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. రావు, రెడ్డి,యాదవ్ మాదిరి తమ కులవృత్తిని గౌరవాన్ని తెలిపే పటేల్ పేరు చేర్చుకోవాలని ఇందులో భాగంగా 10 లక్షల మందితో పటేల్ నామకరణ మహాసభను భారీగా నిర్వహించాలని సూచించారు. మంగళారపు లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపుల జనసంఖ్య తగ్గడానికి మనకు మనమే కొంత కారణమయ్యామని ఉమ్మడి మహబూబ్ నగర్, కరీంనగర్,మెదక్ తదితర జిల్లాల్లో చాలామంది మున్నూరు కాపులు రెడ్డి పెట్టుకోవడంతో వీరందరి ని రెడ్డి కులంలో కలుపుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య పటేల్, కోశాధికారి సత్యనారాయణ పటేల్,



నిజామాబాద్ మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ పటేల్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గాలి అనిల్ కుమార్ పటేల్, తూడి ప్రవీణ్ పటేల్ , అపెక్స్ కమిటీ కన్వీనర్ మీసాల చంద్రయ్య పటేల్ , బుక్క వేణుగోపాల్పటేల్ మామిళ్ళ అంజయ్య పటేల్ సహా పలువురు రాష్ట్రస్థాయి కీలక నేతలు జిల్లా అధ్యక్షులు, జిల్లాల ఇన్చార్జిలు పెద్ద ఎత్తున పాల్గొని దిశా నిర్దేశం చేశారు.



## ఆర్టీసీ సమ్మెలో.... మహిళా కండక్టర్ కు అస్వస్థత

**రాజన్నసిరిసిల్ల, ఏప్రిల్ 24 (ప్రజాతీర్పు)**

తమ డిమాండ్ల పరిష్కారం కోసం.... వేములవాడ డిపో ఎదుట ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెలో శుక్రవారం రోజున అపశ్రుతి చోటుచేసుకుంది. నిరసనలో పాల్గొన్న రమాదేవి అనే మహిళా కండక్టర్ ఒక్కసారిగా స్పృహతప్పి పడిపోయారు. ?దీనితో తోటి కార్మికులు వెంటనే అప్రమత్తమై,108 అంబులెన్స్‌లో ఆమెను ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో డిపో వద్ద ఒక్కసారిగా ఆందోళన నెలకొంది. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి, సమస్యలను పరిష్కరించాలని కార్మికులు ఈ సందర్భంగా కోరుతున్నారు.



## నిరుపేదల సొంత ఇంటి కళను నెరవేర్చడమే లక్ష్యంగా తెలంగాణ

**మెదక్, ఏప్రిల్ 24 (ప్రజా తీర్పు ):**

మెదక్ మండలం శివాయపల్లి గ్రామంలో శుక్రవారం పండుగ వాతావరణంలో లబ్ధిదారుల ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో కలెక్టర్. పాల్గొన్నారు ఇందిరమ్మ గృహాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల సంక్షేమ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు జరుగుతున్నాయని ఈ కార్యక్రమంలో భాగంగా శివాయపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు తోట లక్ష్మి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పక్కాగా పారదర్శకంగాజరుగుతుందన్నారు సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారికి మొదటి ప్రాధాన్యతగా గుర్తించి వారికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మల నిర్మాణం కోసం ప్రభుత్వం విడుదలవారీగా నిధులు విడుదల చేస్తున్నారు. ఒక్కో గృహ నిర్మాణానికి ఐదు లక్షలు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 750 ఇందిరమ్మ ఇండ్లు పూర్తయ్యాయని, మిగిలిన వారు కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 650 ఇండ్లు గృహప్రవేశాలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, హౌసింగ్ పీడీ మాణిక్యం, సర్పంచ్ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## రైతులకు ఇబ్బందులు కలగకుండా పెద్ద మొత్తంలో మొక్కజొన్న సబ్ సెంటర్ ల ఏర్పాటు

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**(భైంసా, ప్రజా తీర్పు కపిల్ వాగ్మారే) ఏప్రిల్ 24**

బహిరంగ మార్కెట్లో పంటలకు ధరలేనందున ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరతో తమ పంటలను అమ్ముకోవాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ రైతులకు సూచించారు... మార్కెట్లో మొక్కజొన్న పంటకు ధర లేకపోవడంతో సబ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పెద్ద మొత్తంలో రైతుల నుండి వినతి పత్రాలు రావడంతో ఆయన గత రెండు రోజుల నుండి హైదరాబాదులోనే ఉంటూ మంత్రులను, అధికారులను కలుస్తూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయిస్తున్నారు. రైతుకు ఇబ్బందులు కలగకుండా ఆయన అన్ని చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగానే మార్క్ ఫెడ్ ఎండి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలతో పాటు సోమవారం నుండి జొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని చెప్పారు. బహిరంగ మార్కెట్లో ధర తక్కువ ఉన్నందున తమ పంటను అమ్ముకొని రైతులు నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే పంట అమ్మాలని, అమ్మకం డబ్బులను సత్వరం ఇప్పించే ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారులు వెను వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, అన్ని ఏర్పాట్లు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కుంటాల మండల నాయకులు చిన్నారావు ఉన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ విధి విధానాలతో ముందుకు వెల్లాలి

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 24**



శుక్రవారం జగిత్యాల మున్సిపల్ సర్వ సభ్యసమావేశం జరిగిన సందర్భంగా కౌన్సిలర్ ములస్టం లావణ్య మాట్లాడుతూ, జగిత్యాల మున్సిపాలిటీలో కొత్తగా ఏర్పడిన నూతన కార్యవర్గంలో 29 మంది కొత్తగా ఎంపికైన సభ్యులు కలిగివున్న కౌన్సిల్ మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి కనీసం 7 రోజుల ముందు, సాధారణ సమావేశానికి 3 రోజుల ముందు ఎజెండాను అందించాల్సి ఉండగా, కేవలం ఒక రోజు ముందు మధ్యాహ్నం ఇవ్వడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా విధి విధానాలతో ముందుకు వెల్లాలని చైర్‌పర్స న్ మరియు కమిషనర్ ను కోరారు. అదేవిధంగా, కోర్టు కేసులకు సంబంధించి ఫీజులు చెల్లించడం మాత్రమే కాకుండా, ఆ కేసుల పూర్తి వివరాలను ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని సూచించారు. తద్వారా ప్రజలు అడిగే ప్రశ్నలకు సమగ్రంగా సమాధానాలు ఇవ్వగలమన్నారు. ఇక ఆటోలకు మైక్ సెట్లు కొనుగోలు అంశంపై మాట్లాడుతూ, కొనుగోలు ప్రక్రియలో పూర్తి నిబంధనలు పాటిస్తూ, నాణ్యమైన మరియు మన్నికైన సామగ్రిని మాత్రమే ఎంపిక చేయాలని సూచించారు.

# గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లు ఎంతో ఉపయోగం...

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్...

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 24.**



జగిత్యాల పట్టణ గొల్లపల్లి రోడ్డు మోతే ఎల్లమ్మ ఆలయం గౌడ సంఘం దగ్గర జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణానికి చెందిన కల్లుగీత కార్మికులకు 100శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్ల ను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . ఈదులు, తాళ్లు ఎక్కి కల్లు గీసే గౌడ సోదరుల కోసం 'కాటమయ్య రక్ష' కిట్లను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అందించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్డు లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే గౌడ సోదరులకు కాటమయ్య కిట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో చాలాసార్లు ప్రమాదాల బారిన పడి గీత కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని ప్రమాదాల నివారణకు కాటమయ్య కిట్లను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదాలను నివారించేందుకు ఆధునికతను జోడించి సేఫ్టీ కిట్లను ప్రభుత్వం తయారు చేసి అందిస్తుంది అని విన్నవించారు. గీత కార్మికులుసులువుగా తాటి చెట్లు ఎక్కేలా ఈ కిట్లను రూపొందించారు అని చెప్పారు. ప్రమాదవశాత్తు తాటి చెట్ల మీద నుంచి కింద పడకుండా ఈ పరికరాల్లో అత్యాధునిక టెక్నాలజీని వినియోగించారు అని వ్యాఖ్యానించారు. ఒక్కో కిట్లో మొత్తం 6 పరికరాలు ఉంటాయి అని తాడు, క్లిప్పులు, హ్యాండిల్స్, స్లింగ్ బ్యాగ్, లెగ్ లూప్ వంటివన్నీ వేర్వేరుగా ఉంటాయి అని వివరించారు. ప్రస్తుతం గీత కార్మికులు ఉపయోగిస్తున్న సాంప్రదాయ కిట్ల తరహాలోనే ఈ పరికరాలు ఉంటాయి అని, ఎన్నో రకాల ఆలోచనలు చేసి కిట్లను తయారు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సునీత,జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు మాజీ లైబ్రరీ ఛైర్మెన్ డా.చంద్ర శేఖర్ గౌడ్,సర్పంచ్ మహేష్, సి ఐ సర్వేశ్వర రావ్,పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల తిరుపతి గౌడ్, గౌడ సంఘం సభ్యులు, ,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ జిల్లా నర్సంపేట ఘటన విషాదంతం

### డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి

**(వేముల,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 24**

నర్సంపేట డిపో ప్రాంగణంలో నిన్న జరిగిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ చికిత్స పొందుతూ మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిలించింది. కార్మికుల సమస్యల నేపథ్యంలో జరిగిన ఈ ఘటన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. శంకర్ గౌడ్ సుమారు 80 శాతం కాలిన గాయాలతో తీవ్ర స్థితిలో ఉండగా, వైద్యులు అత్యవసర చికిత్సఅందించారు. పరిస్థితి అత్యంత విషమంగా మారడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి నుండి హైదరాబాద్ కు తరలించే ప్రయత్నం చేశారు. అయితే నగరానికి చేరుకున్న అనంతరం ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ విషాద ఘటనతో ఆర్టీసీ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది ఇటువంటి దుర్ఘటన జరగడం చాలా బాధాకరము, 32 డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు గత నాలుగు నెలల నుండి సంబంధిత అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా, ఆర్టీసీ కార్మికుల సమ్మెకు ఆరకులైనారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ఆర్టీసీ కార్మికులు సుదీర్ఘ సమ్మె చేసిన సందర్భంలో 32 మంది ఆత్మహత్యకు పాల్పడినారు, గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్నది. ఆర్టీసీ డ్రైవర్లు మరియు కండక్టర్లు ఆత్మహత్యలకు ప్రయత్నం చేయకూడదని, హక్కుల సాధన కోసం పోరాటం చేయాల్సిన బాధ్యత ఉందని తెలియజేస్తున్నాం. ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెను నివారించే చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని వారి డిమాండ్లను పరిష్కరించాలని విప్లవ కార్మిక సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాది. నర్సంపేట సంఘటన పునరావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో సింగరేణి గని కార్మిక సంఘం ఎస్ జి కే ఎస్ రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్,టి యు సి ఐ) రాష్ట్ర నాయకులు గోగ ర్ల శంకర్,(ఏఐఎఫ్ టి యూ) రాష్ట్ర నాయకులు ఎం. పోశమల్లు,టి యు సి ఐ బెల్లంపల్లి బాధ్యులు అడ్డూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**భైంసా, ఏప్రిల్ 24 (ప్రజాతీర్పు)**



నిర్మల్ జిల్లా తానూర్ మండలం లోని పాంగ్రి గ్రామ సర్పంచ్ జోగ్ దండేఆకాష్ గ్రామస్తులకు అవగహన కల్పించారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె కోరారు. అధిక ఉష్ణోగ్రతలు, శరీరంపై తీవ్ర ప్రభావం చూపి అవకాశం ఉన్నందున. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, వికలాంగులు, రైతులు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికులు, ఇతరత్రా ప్రాంతాల నిమిత్తం వెళ్లి పనులు చేస్తున్నటువంటి ప్రజలు, మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అవసరమైతే గాని బయటకు వెళ్లవద్దని కోరారు. ఎండలు త్రివరంగ ఉన్నందువల్ల మద్యపానం, టీ కాఫీ, పొగ త్రాగడం వాటికి దూరంగా ఉండడం, మరియు శీతల పానీయాలకు , దూరంగా ఉండాలని సూచించారు. నూనె పదార్థాలు, మసాలా ఫుడ్స్, ఉప్పు, ఎక్కువగా తీసుకోవద్దని సూచించారు. పనులకు ఉదయం లేదా సాయంత్రం , పనులకు వెళ్లేటప్పుడు ఒక ప్రణాళిక రూపొందించుకొని పనికి వెళ్లడం మంచిదని. సూచించారు. పనులకు వెళ్లేటప్పుడు, క్యాప్, లేదా టవల్, వాడాలని తెలిపారు. వేసవిలో కాటన్ దుస్తులు ధరించడం మంచిదని ఆమె పేర్కొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో డీజీపీ ప్రత్యేక పూజలు

**(రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజాతీర్పు నారుకట్ల మధు) ఏప్రిల్ 24**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని డీజీపీ శివధర్ రెడ్డి శుక్రవారం ఐపీఎస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీజీపీ ఆలయ వసతి గృహానికి చేరుకున్న వెంటనే పోలీస్ బృందం గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ ఆనర్) సమర్పించింది. అనంతరం ఆలయంలోకి ప్రవేశించిన ఆయనకు ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి వాచకంతో ఘనంగా స్వాగతం పలికారు. తరువాత స్వామివారి మండపంలో అర్చకులు వేద పండితులు తీర్థ ప్రసాదం అందజేసి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ డీఈఓ భాస్కర శర్మ స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదం చిత్రపటాన్ని డీజీపీకి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి గీతే, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, ఆలయ ఏఈఓ జి. అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టి ఎన్ టి యు సి ఆధ్వర్యంలో కార్మిక బాట

**(వేముల,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 24**




మంచిర్యాల జిల్లా కాసిపేట గని పై కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై టి ఎన్ టి యు సి ఆధ్వర్యంలో కార్మిక బాట నిర్వహించడం జరిగింది కాసిపేట గని పైన వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న కార్మికులు టిఎన్టియుసి నాయకుల దృష్టికి అనేక సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలియజేసినారు ప్రధానంగా అనారోగ్యంతో బాధపడుతూ మెడికల్ బోర్డు కు దరఖాస్తు చేసుకున్న ఇంతవరకు సింగరేణి యాజమాన్యం మెడికల్ బోర్డు నిర్వహించడం లేదని, వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని అలాగే అండర్ గ్రౌండ్ లో పనిచేస్తున్న కోల్ కట్టర్స్ కు డ్రిల్ రాడ్స్ డ్రిల్ బిట్స్ లైన్మెన్ లకు లైన్లు కొట్టుటకు సరి అయిన మ్యాన్ పవర్ లైన్లు కొట్టుటకు కీలాలు గిరి మెట్లు కొరత సపోర్టుమెన్ల కు అందుబాటులో మెటీరియల్ ఉంచకపోవడం మైనింగ్ డిప్లమా చేసిన ఓర్ మన్ చే సర్దార్ కం షాట్ ఫైరింగ్ 3 పనులు చేయించరాదు. మైనింగ్ ఓఎం లకు అగ్రిమెంట్ ప్రకారంగా ఐదు సంవత్సరాలు దాటిన వెంటనే బి గ్రేడ్ ఇవ్వాలి అలాగే గని లోపల పనిచేస్తున్న కార్మికులకు శాశ్వతంగా మినరల్ వాటర్ సప్లై చేయాలి పదవి విరమణ చేసిన రోజుననే అతనికి వచ్చే టెర్మినల్ బెనిఫిట్స్ అదే రోజు చెల్లించాలి ఎస్ డి ఎల్ ఎల్ హెచ్ డి నడిపిస్తున్నటువంటి ఆపరేటర్లకు ఏ గ్రేడ్ కట్టి ఇవ్వాలి 11వ వేతన కాలపరిమితి 1/7/2026 ముగయ్యు ను నందున వెంటనే 12వ వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి కార్మికులు గని పైన ఎదుర్కొంటున్న టువంటి పలు సమస్యలను పరిష్కరించడంలో గుర్తింపు, ప్రాతినిధ్య, సంఘాలు విఫలమైనయని ఇట్టి సమస్యలను గని మేనేజర్ గారి దృష్టికి టిఎన్టియుసి నాయకులు తీసుకువెళ్లి నా, పనిముట్ల కొరత ఉందని జిఎం, దృష్టికి కూడా తీసుకు వెళ్లి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తెలియజేసినారు. ఒకవేళ సమస్యలు పరిష్కారం కానట్లయితే జిఎం ఆఫీసు ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎస్సీ ఎల్ యు ,టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి టి మనీ రామ్ సింగ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొల్లు మల్లయ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి,గడిపల్లి శంకర్ మందమరి ఏరియా ప్రధాన కార్యదర్శి,గజ్జల దుర్గయ్య బిపిఏ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు,ఎస్ ఎస్ పాండే,కొత్తూరు నారాయణ,గైని తిరుపతి,ఎస్ రాజు,జె,శ్రీనివాస్,బైరి సంపత్ ఎండి అన్వర్,మాసాడి గోపాల్,ఎర్రం వెంకటి,గార్లు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నేతల ఇళ్ల ముందు చెత్త కుప్పలు, కుళ్లిపోయిన కుక్కలను వదిలేస్తాం

- డంపింగ్ యార్డుతో వచ్చే దుర్గంధం ఎంత భయంకరంగా ఉంటుందో రుచి చూపిస్తాం
- డంపింగ్ యార్డు నిర్ణయాన్ని రద్దు చేయకపోతే హుజూరాబాద్ లో తిరగనీయం
- కాంగ్రెస్ పై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 24**

హుజూరాబాద్ లో డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే కాంగ్రెస్ పార్టీ తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. "కాంగ్రెస్ నేతలెవరినీ రోడ్లపై తిరగనీయబోం. అడుగడుగునా అడ్డుకుంటాం. హుజూరాబాద్ లోని చెత్త కుప్పలను, చచ్చిపోయిన కుక్కలను, జంతువులను కాంగ్రెస్ నేతల ఇళ్ల ముందర వేస్తాం. ఆ వాసన ఎంత భయంకరంగా ఉంటుందో అర్థమయ్యేలా చేస్తాం."అని అల్టిమేటం జారీ చేశారు. హుజూరాబాద్ లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రజా ఆందోళన" కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కన డంపింగ్ యార్డును ఏర్పాటు చేయడం దుర్మార్గం. చుట్టుపక్కల గ్రామాల పరిస్థితి ఏమిటి? హుజూరాబాద్ మున్సిపాలిటీ శివారులో డంపింగ్ యార్డును పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడతారా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తామని ప్రకటించిన వెంటనే మొట్ట మొదట వ్యతిరేకించిన వ్యక్తిని నేను. హుజూరాబాద్ లో పొరపాటున యార్డు ఏర్పాటైతే ఇక్కడి యువతకు పిల్లను ఇచ్చే పరిస్థితి కూడా లేదు. అనేక రోగాలొస్తాయి. మంచి నీళ్లు కూడా కాలుష్యమవుతాయి. ఇక్కడి ప్రజలు నిద్ర కూడా పోలేని దుస్థితి ఉంది. అందుకే డంపింగ్ యార్డును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. అందుకోసం బీజేపీ పక్షాన పోరాటాలను ఉధృతం చేస్తాం. లాఠీలు, కేసులకు, జైలుకు వెళ్లడానికి కూడా వెనుకాడబోం. హుజూరాబాద్ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు మా ప్రాణాలను అడ్డుగా పెడతాం అని పేర్కొన్నారు. ప్రజా పోరాటాలతో పాటు మరోవైపు న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాయి. దీంతోపాటు మానవ హక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్ల ను సైతం ఆశ్రయిస్తాం. అతి త్వరలో రాష్ట్ర గవర్నర్ ను కలిసి వినతి పత్రం అందజేస్తాం. ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజూరాబాద్ ప్రజల అరణ్య రోదన వినబడటం లేదా? ఆయనను అధికారులు తప్పుదోవ పట్టించారా? కాంగ్రెస్ తోపాటు బీఆర్ఎస్, బీజేపీసహా అఖిలపక్ష పార్టీలు, ప్రజలు డంపింగ్ యార్డును వ్యతిరేకిస్తూ నెల రోజులుగా ఉద్యమాలు చేస్తున్నా పట్టింపు లేదా? అని మంత్రి సంజయ్ నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే హుజూరాబాద్ లో డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో బీజేపీ తడాఖా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నేతలెవరినీ రోడ్లపై తిరగనీయబోం. అడుగడుగునా అడ్డుకుంటాం. కాంగ్రెస్ నేతలు కళ్లు తెరవకపోతే హుజూరాబాద్ లోని చెత్త కుప్పలను, చచ్చిపోయిన కుక్కలను, జంతువులను కాంగ్రెస్ నేతల ఇళ్ల ముందర వేస్తాం. ఆ వాసన ఎంత భయంకరంగా ఉంటుందో అర్థమయ్యేలా చేస్తాం. హుజూరాబాద్ ప్రజలకు నేను చేసే విజ్ఞప్తి ఒక్కటే. బీజేపీ చిత్తశుద్ధితో ఉద్యమిస్తుంది. మా పోరాటాల్లో చిత్తశుద్ధి, నిజాయితీ ఉంది. హుజూరాబాద్ ప్రజలు, సంఘాల నేతలంతా బీజేపీ చేసే పోరాటాల్లో భాగస్వాములు కావాలని కోరారు.



## ఆర్టీసీ సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఐ ఎఫ్ టీ యు నిరసన

**(భైంసా, ప్రజాతీర్పు కపిల్ వాగ్మారే) ఏప్రిల్ 24**

ఆర్టీసీ కార్మికుల సమ్మె పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా,బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నదనీ, వెంటనే ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి సమ్మెను నివారించాలని డిమాండ్ చేస్తూ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కుబీర్ మండల కేంద్రం లో ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరిత, మాట్లాడుతూ. ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని కలిగి ఉన్నదని, ప్రజా శ్రేయస్సు రాష్ట్ర ప్రయోజనాల దృష్టిలో పెట్టుకుని సమ్మెలో ఉన్న కార్మికులకు నాయకత్వం వహిస్తున్న కార్మిక సంఘాల జేఏసీ నాయకత్వాన్ని చర్చకు ఆహ్వానించి కార్మికుల డిమాండ్ల పరిష్కారం దిశగా ఆలోచించే స్థితిలో ప్రభుత్వ ఉన్నట్లు గా కనపడడం లేదన్నారు. సమ్మె ప్రారంభమైన రెండవ రోజునే తమ డిమాండ్ల పరిష్కారం కోసం వరంగల్ జిల్లా నర్సంపేటలో ఒక డ్రైవరు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఖమ్మం కు చెందిన భద్రాచలం డిపో డ్రైవరు గడ్డి మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ఆర్టీసీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ కార్మికుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఐ ఎఫ్ టీ యు డిమాండ్ చేస్తుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయాలని లేని పక్షంలో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.




## యువత ఆధ్వర్యంలో మాడల్ యువ గ్రామసభ నిర్వహణ

**( పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు, కరీంనగర్) ఏప్రిల్ 24**

మేరా యువభారత్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఈ రోజు పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గంగాధర మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామంలో మాడల్ యువ గ్రామసభ కార్యక్రమాన్ని యువతీ యువకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో రాము మాట్లాడుతూ, ఇలాంటి మాడల్ యువ గ్రామసభల ద్వారా యువతకు గ్రామసభల నిర్వహణ విధానం, గ్రామ పాలనపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు గ్రామసభల ద్వారా సిద్ధం అవుతాయని పేర్కొన్నారు. యువత తమ గ్రామాలలో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి గ్రామసభలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ కరీంనగర్ జిల్లా యూత్ ఆఫీసర్లు ఎం. వెంకట్ రాంబాబు, గోలి తిరుపతిరెడ్డి, సర్పంచ్ జి. యశోద, ఉపసర్పంచ్ పి. క్రిష్మ, మండల పంచాయతీ అధికారి ఎం. చిట్టి, పంచాయతీ కార్యదర్శి లావణ్య పాల్గొన్నారు. మండలంలోని యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విలీనం అంటే జీతాలే కాదు.. హక్కులూ కావాలి

- కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి:తెలంగాణ ప్రజా ఫ్రంట్

**పెద్దపల్లి, ఏప్రిల్ 24 (ప్రజా తీర్పు):**



ఆర్టీసీ కార్మికుల విలీనం అంటే కేవలం జీతాల పెంపు మాత్రమే కాకుండా పూర్తి హక్కులు, భద్రత, గౌరవం కల్పించడమే లక్ష్యంగా ఉండాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం, వారి న్యాయమైన హక్కుల సాధన కోసం కొనసాగుతున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు నాయకులు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్టీసీ విలీన చట్టం--2023ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఆర్టీసీ సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు వెంటనే కొత్త సర్వీస్ రూల్స్ విడుదల చేయాలని, ఉద్యోగులందరినీ పూర్తిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి శాశ్వత హోదా కల్పించాలని అన్నారు. గత పదేళ్లలో ఖాళీ అయిన సుమారు 20 వేల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం మాట్లాడుతూ ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించి భద్రత పెంచాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న 2021--2025 వేతన సవరణలను వెంటనే ప్రకటించి సరైన ఫిట్‌మెంట్‌తో కొత్త వేతనాలు అమలు చేయాలని కోరారు. మహాలక్ష్మి పథకం, విద్యార్థుల రాయితీల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అన్నారు. అలాగే రూ. 3,500 కోట్ల పీఎఫ్ బకాయిలపై స్పష్టత ఇవ్వాలని, యాజమాన్యం వినియోగించిన రూ. 1,200 కోట్ల పీఎఫ్, సి సి ఎస్ నిధులను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. సంస్థపై ఉన్న రూ. 9,500 కోట్ల పాత అప్పులను ప్రభుత్వం స్వీకరించి ఆర్టీసీని ఆర్థికంగా విముక్తి చేయాలని కోరారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ కార్మికుడు శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన పోరాటానికి ప్రజలు, మేధావులు, ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.

## చండీగఢ్ కు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 24.**



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధుల మరియు ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ నెల 25న చండీగఢ్ కు వెళ్లనున్నారు. కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 26న నిర్వహించనున్న "చింతన్ శివిర్" కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. ఈనెల 25వ హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి రాత్రి 7-30 గంటలకు మంత్రి బయలుద్దరి రాత్రి 10:15 గంటలకు చండీగఢ్‌లోని షహీద్ భగత్ సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సంక్షేమ శాఖ మంత్రులతో పాటు న్యాయ శాఖ మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. తెలంగాణ రాష్ట్రం తరఫున రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ "చింతన్ శివిర్" కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను మంత్రి వివరించనున్నారు. మంత్రి పర్యటన దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చండీగఢ్ ప్రభుత్వానికి మరియు సంబంధిత అధికారులకు సమాచారాన్ని అందజేశారు. చండీగఢ్ పర్యాటక ముగించుకొని ఈనెల 28వ తేదీన తిరిగి మంత్రి లక్ష్మణ్ కుమార్ హైదరాబాద్ చేరుకుంటారు.




## రుద్రంగిలో పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**(రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజా తీర్పు నారుకట్ల మధు) ఏప్రిల్ 24**

రుద్రంగి మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి శుక్రవారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే హాజరయ్యారు. శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, వారు భవన నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందించడమే లక్ష్యంగా అత్యాధునిక హంగులతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రుద్రంగి ప్రాంత అభివృద్ధిలో భాగంగా పోలీస్ స్టేషన్ సొంత భవనం ఏర్పాటు కావడం సంతోషకరమని, దీనివల్ల స్థానిక ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గీతే ఈ నిర్మాణాన్ని నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.




## మెదక్‌లో ఆర్టీసీ కార్మికుల ఆవేదన డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి నివాళి

**మెదక్, ఏప్రిల్ 24 ( ప్రజా తీర్పు ):**

మెదక్‌లో ఆర్టీసీ కార్మికుల సమ్మె మూడో రోజుకు చేరుకుంది. మెదక్ జిల్లాలో ఆర్టీసీ కార్మికుల సమ్మె మూడో రోజు కొనసాగుతోంది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా నర్సంపేట బస్టాండ్ లో ఒంటికి నిప్పంటించుకుని ఆర్టీసీ డ్రైవర్ కోల శంకర్ గౌడ్ నిన్న మృతిచెందడంతో.. మెదక్ ఆర్టీసీ కార్మికులు మెదక్ బస్టాండ్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించరు. అనంతరం మెదక్ గుల్షన్ క్లబ్ నుండి. రాందాస్ చౌరస్తా వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి మౌన ప్రదర్శనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా. బి ఆర్ ఎస్ పార్టీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ,, మరియు సిఐటియు వివిధ ప్రజా సంఘాలు సంఘీభావం ప్రకటించాయి.. కోలా శంకర్ గౌడ్ మృతికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యం బాధ్యత వహించాలని మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మళ్ళీ ఖర్జున్ గౌడ్ డిమాండ్ చేశారు.. శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులను, రాష్ట్ర ప్రభుత్వం అణచివేయాలని చూస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మల్లేషశీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులకు సమస్యలు పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులతో పాటు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పోచమ్మవాడలో ఎడ్ల సత్తయ్యకు ఘన నివాళులు

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**మంథని, ఏప్రిల్ 24 (ప్రజాతీర్పు)**

మంథని పట్టణంలోని పోచమ్మవాడలో ఇటీవల మరణించిన ఎడ్ల సత్తయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధూకర్. అనంతరం సత్తయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు, అభిమానులు పాల్గొన్నారు

## గొల్లపల్లి గ్రామం లో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 24**



నెన్నెల మండలంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభను సర్పంచ్ జాడి లక్ష్మి ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేల్పుల మొగిలి వార్డు సభ్యులు చింత శారద బొర్లకుంట రాజేష్ మెండే సత్యవతి దర్మరాజుల భీమయ్య బుద్దర్తి మధునక్క పంచాయితీ కార్యదర్శి సాయి తేజ, అంగన్వాడి టీచర్లు రాజమణి, సుజాత, ఎస్ హెచ్ జి సి ఎ అనిల్, మాజీ ఉప సర్పంచ్ జాడి నారాయణ, లింగంపల్లి రాజేష్, ఇంధురి సురేష్, సతన్న, భీమయ్య పాల్గోన్నారు.

# ఆర్టీసీ కార్మికులను కాంగ్రెస్ మోసం చేసింది

- శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.50 లక్షలు, ఉద్యోగం ఇవ్వాలి: కందుల సంధ్యారాణి

**గోదావరిఖని, ఏప్రిల్ 24 (ప్రజా తీర్పు)**



ఎన్నికల ముందు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా వంచిస్తోందని బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి విమర్శించారు. గోదావరిఖని బస్‌డిపో ఎదుట మూడో రోజు సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపిన ఆమె ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేస్తామని చెప్పిన హామీలు ఏమయ్యాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. వందల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు కార్మికుల కష్టాలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. డ్రైవర్లు, కండక్టర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని నిలదీశారు. ఇటీవల నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని సంధ్యారాణి ఆరోపించారు. మృతుడి కుటుంబాన్ని వెంటనే ఆదుకొని రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. జీతాలు సకాలంలో రాక, బకాయిలు చెల్లించక కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో కంటే ఇప్పుడు మరింత దారుణ పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం భేషరతుగా అంగీకరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. డిపో గేటు వద్ద బైఠాయించిన కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు సమ్మె విరమించబోమని కార్మిక సంఘాల నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సులవ లక్ష్మీనరసయ్య, పద్మ, మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, వెల్తూరి సరిత, రాజయ్య, పాకాల నరసింహారెడ్డి, బియ్యాల మహేందర్, పంగ రవి, మాదరబోయిన రాకేష్, సునీల్, జక్కన బాలు, జక్కుల ప్రవీణ్, పద్మ, శిలారపు కళ్యాణ్, బండారి శ్యాంపటేల్, సింగారం శ్రీకాంత్, బుంగ మహేష్, శారద, తిరుమల, ఆల్చేరి గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు తెలిసేలా వాస్తవాలను ప్రచురించాలి

## జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ కుమార్ దీపక్

**(వేముల,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 24**

మీడియా సంస్థలు ప్రజలందరికీ వాస్తవాలు తెలిసేలా వార్తలు ప్రచురించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ కన్వీనర్ మాదంశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దినపత్రికలు, న్యూస్ చానళ్లు ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని తెలిపారు. 2026–28 సంవత్సరాలకు గాను ప్రభుత్వ ఉత్తర్వులు 252, ఆర్.టి. 103 ప్రకారం అర్హత గల వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేయడంలో కమిటీ ప్రభుత్వ ఉత్తర్వుల మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. సరైన గుర్తింపు, అర్హత లేనివారు పాత్రికేయులుగా చలామణి కావడంతో అసలైన పాత్రికేయులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అక్రిడిటేషన్ కోసం ఆన్ లైన్ లో అందిన దరఖాస్తులను కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హత గల వారిని ఎంపిక చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు అల్లువెల్లి రమేష్ రెడ్డి, గొల్లపల్లి సిద్దార్థ, పార్వతి సురేష్ కుమార్, డేగ సత్యనారాయణ, మొహమ్మద్ ఇమాద్ ఉద్దీన్, రూపిరెడ్డి ప్రకాష్ రెడ్డి, అయినంపూడి నవీన్ కుమార్, గొల్లన నరేష్, బెక్కం సదానందం, మొదంపురం సంతోష్, జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది కొల్లూరి సంపత్ కుమార్, జి.రవితేజ, మంత్రి సునీల్ కుమార్ పాల్గొన్నారు.



# మే 24న ఏఐటీయూసీ జిల్లా 4వ మహాసభలు

## సుల్తానాబాద్‌లో విజయవంతం చేయాలి: కడారి సునీల్

**పెద్దపల్లి, ఏప్రిల్ 24 (ప్రజా తీర్పు)**

ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలను మే 24న సుల్తానాబాద్ కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని జిల్లా జనరల్ సెక్రటరీ కడారి సునీల్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ వైవీ రావు అధ్యక్షతన సెంటినరీ కాలనీలోని ఏఐటీయూసీ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం కడారి సునీల్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు ఆగస్టులో కరీంనగర్‌లో, జాతీయ మహాసభలు నవంబరులో కర్ణాటకలో జరగనున్న నేపథ్యంలో జిల్లా మహాసభలతో పాటు మండల, నగర మహాసభలను వెంటనే నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మే 24న సుల్తానాబాద్‌లో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేసేందుకు ఉద్యోగులు, కార్మికులు, వ్యాపార, వాణిజ్య వర్గాలు సహకరించాలని కోరారు. కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ ఎప్పటికీ ముందుంటుందని అన్నారు. ఈ సమావేశంలో పూసల రమేష్, శనిగరపు చంద్రశేఖర్, అబ్దుల్ కరీం, జోగుల రామస్వామి, వైనాల రవి, కడారి తిరుపతి, రెడ్డపాక లక్ష్మణ్, నాంసాని శంకర్, పి. రాయమలు తదితరులు పాల్గొన్నారు.



# జాబితాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్24**

జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో శుక్రవారం శ్రీ శాంతి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరానికి వచ్చిన రోగులకు వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోన్ శెట్టి మహేష్, ఉప సర్పంచ్ మారిశెట్టి లక్ష్మణ్, పాల్గొని శిబిరాన్ని పర్యవేక్షించారు.?ఈ సేవలను వినియోగించుకోవడానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వార్డు సభ్యులు ఆసుపత్రి సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం విజయవంతమైంది.గ్రామస్తుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపి, ఇంటి వద్దకే వైద్య సేవలు అందించిన శ్రీ శాంతి హాస్పిటల్ యాజమాన్యాన్ని మరియు సహకరించిన గ్రామ ప్రజాప్రతినిధులను స్థానికులు అభినందించారు.

# సీఈసీ తొలగింపునకు మళ్లీ విపక్షాల నోటీస్

ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని విపక్ష పార్టీలు శుక్రవారం రాజ్యసభలో నోటీస్ అందజేశాయి. ఈ నోటీస్‌పై 27 మంది కాంగ్రెస్ ఎంపీలు సహా 73 మంది ఎంపీలు సంతకం చేశారు. తన పక్షపాత ధోరణిని సీఈసీ ఇంకా కొనసాగిస్తున్నందున ఆయనను అభిశంసించాలని విపక్షాలు నిర్ణయించాయని ఒక నేత తెలిపారు. అత్యంత వివరంగా నమోదు చేసిన, తిరస్కరించడానికో, కప్పిపుచ్చడానికో వీలులేని విధంగా సీఈసీపై తొమ్మిది నిర్దిష్ట ఆరోపణలతో ఈ నోటీస్ అందజేసినట్టు కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ తెలిపారు. అయితే ఆ ఆరోపణలు ఏమిటో ఆయన వివరించ లేదు.

# ఆర్ టి సి కార్మికుల సమస్య పరిష్కారం చేయాలి

- ఆర్ టి సి కార్మికుల సమ్మెకు ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ సంపూర్ణ మద్దత్తు.
- ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పర్సిక రవి, అధ్యక్షుడు చింత నరసింహారావు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) ఏప్రిల్ 24**




ఆర్ టి సి కార్మికుల న్యాయమైన సమస్యల ను ప్రభుత్వం పరిష్కరించి, వెంటనే సమ్మె ను విరమణ చేసే విధంగా ప్రభుత్వం ముందుకు రావాలని ప్రగతిశీల యువజన సంఘం భద్రది కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పర్సిక రవి, జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ చింత నరసింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ వాంకుడోతూ మోతిలాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.టేకులపల్లి లొ పి వై ఎల్ జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ తోటకూరి సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం వారు మాట్లాడుతూ గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికుల కు ఇచ్చిన హామీల ను అమలు చేయాలనీ,2021నుండి వేతన సవరణ చేయాలనీ, ఆర్టీసీ ని ప్రభుత్వం లొ విలీనం చేయాలనీ కోరుతూ గత మూడు రోజుల నుండి ఆర్టీసీ కార్మికులు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ప్రజాస్వామ్యంగా, శాంతియుత పద్ధతిలో నిరసన తెలియజేస్తున్నారని ఈ నిరసనకు ప్రజలు, ప్రయాణికులు సహకరించాలని కోరారు. అలాగే ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆర్టీసీ ఆస్తులను కాపాడాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రైవేటు డ్రైవర్లు బస్సులను నడపడానికి రావద్దని ఆర్టీసీ కార్మికుల కడుపు కొట్టొద్దని వారిని కోరారు.అలాగే నిన్న వరంగల్ జిల్లా నర్సంపేట డిపో లో మరణించిన శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆర్టీసీ కార్మికులు తొందరపడి ఎవరు ఆత్మ హత్యలకు పాల్పడొద్దని, పోరాటల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఆర్టీసీ కార్మికులు సమస్య పరిష్కారం చేసేంతవరకు సమ్మె విరమించొద్దని, ప్రభుత్వాన్ని ప్రతిగటించాలని, ఆర్టీసీ కార్మికుల సమ్మె కు ప్రగతిశీల యువజన సంఘం (పివైయల్) కొత్తగూడెం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దత్తు ను తెలుపుతున్నామనితెలిపారు. ఈకార్యక్రమం లొ పివైయల్ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ నోముల భానుచంధర్, జిల్లా నాయకులు అటికం శేఖర్, జోగా కృష్ణ, సాధనపల్లి రవి, ముసలి సతీష్, కోడెం రవి,తదితరులు పాల్గొన్నారు.




# కొత్తపేటలో జాతీయ పంచాయతీరాజ్ ఆవిర్భావ దినోత్సవం

**(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) ఏప్రిల్ 24**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ జాతీయ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ,1993 ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రారంభమైందని గ్రామ పంచాయతీల పరిధిలో స్వయం పరిపాలన చేసుకోవడమే పంచాయతీరాజ్ వ్యవస్థ ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామస్తులు పలు సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ స్పందిస్తూ వేసవికాలం దృష్ట్యా తాగునీటి అవసరాల కోసం ఎస్సీ కాలనీ వద్ద గల బావిని శుద్ధి చేసి, తాగునీటికి ఉపయోగపడేలా చేస్తామని అన్నారు. అలాగే ఈ గ్రామ సభలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.వేసవి కాలం లో ఊరిలోకి ఐస్ క్రీమ్ బండ్లను నిషేధించారు. ఐస్ క్రీమ్ తినడం వలన పిల్లల ఆరోగ్యానికి హానికరమని, ఈ నిర్ణయాన్ని పాలకవర్గ సభ్యులంతా ఏకీభవించారు. 18సంవత్సరాలలోపు వయసు గల పిల్లలు (మైనర్ డ్రైవింగ్) వాహనాలు నడపడం నిషేధించారు. వేసవి సెలవులలో తమ పిల్లలపై తల్లిదండ్రులు తగు జాగ్రత్త వహించాలని, వాగులు,బావుల వద్దకు ఈతకు వెళ్లకుండా పర్యవేక్షించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు సింహరాజు క్రాంతి, రవి,రాయమల్లు, శ్యామల,అర్చన,గంగమ్మ స్వప్న, బక్కయ్య, రమేష్, గురువయ్య,అంజయ్య, ఏఎన్ఎం విజయ, ఆశా వర్కర్లు కవిత, ప్రమీల, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బొంకూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్24**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలోని బొంకూర్ గ్రామంలో ఐకేపీ సెంటర్ ఆధ్వర్యంలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ ముల్కల శిరీష, శ్రీనివాస్,తో కలిసి గొల్లపెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ ప్రారంభించారు. రైతుల సంక్షేమం పై దృష్టి ఈ సందర్భంగా చైర్మన్ భీమ సంతోష్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి కొనుగోలు కేంద్రాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలి రైతులు విశ్రాంతి తీసుకునేలా గుడారాలు లేదా గుడిసెలు ఏర్పాటు చేయాలి అని సూచించారు. పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉప సర్పంచ్ అవునూరి శ్రీధర్ వార్డు సభ్యులు సాంబార్ గణేష్ సామల లలిత సీసీ మల్లేశం మదసు గంగారం ముల్కల లక్ష్మి కనపర్తి శ్రీనివాసరావు సి ఎ సునీత కనపర్తి సారిక గ్రామ ప్రజలు, రైతులు, యువకులు, విద్యావంతులు అధికారులు సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమం గ్రామస్థాయి ఐక్యతతో విజయవంతంగా జరిగింది.

# ఆర్టీసీ కార్మికుల ఆవేదనకు కాంగ్రెస్ నిర్లక్ష్యమే కారణం

## శంకర్ గౌడ్ మృతి ప్రభుత్వ హత్యే : కర్రె సంజీవరెడ్డి

**పెద్దపల్లి, ఏప్రిల్ 24 (ప్రజా తీర్పు)**



తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల ఆవేదన ఈ స్థాయికి చేరుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అహంకార పాలనకు నిదర్శనమని బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి విమర్శించారు. వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ కోల శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నం చేసి చికిత్స పొందుతూ మరణించడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యేనని ఆరోపించారు. గత రెండు సంవత్సరాలుగా కార్మికులు తమ సమస్యలు చెబుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని, సమ్మెను అణచివేయడానికి బెదిరింపులు, నిర్బంధాలకు పాల్పడిందని అన్నారు. సమస్యలు పరిష్కరించాల్సింది పోయి కొత్త డ్రైవర్లు, కండక్టర్ల నియామకాల పేరుతో నోటిఫికేషన్లు విడుదల చేసి కార్మికుల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. ప్రయాణికులు ఇబ్బందులు పడుతుంటే యాజమాన్యం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని, సమ్మె విరమింపజేయాల్సింది పోయి ఉద్రిక్తత పెంచే చర్యలు తీసుకోవడం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. ఇప్పటికే ముగ్గురు ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడగా, శంకర్ గౌడ్ మృతి రాష్ట్రాన్ని కలచివేసిందన్నారు. ఇంకెంతమందిని బలి తీసుకోవాలనుకుంటోందని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు మాట తప్పారని ఆరోపించారు. కమిటీలు, గడువుల పేరుతో కాలయాపన చేస్తూ కార్మికులను మానసికంగా వేధిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, సెక్రటేరియట్ ఉద్యోగులే నిరసనలకు దిగే పరిస్థితి రావడం పరిపాలనా వైఫల్యమని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా మూడో రోజు కూడా డిపోల ఎదుట కార్మికులు నిరసనలు తెలపడం కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అసహనాన్ని చూపుతోందన్నారు. బీఆర్ఎస్‌కూ మాట్లాడే నైతిక హక్కు లేదని సంజీవరెడ్డి అన్నారు. గత పాలనలోనే 40 మందికి పైగా ఆర్టీసీ కార్మికులు బలిదానమయ్యారని, 2019లో 52 రోజుల సమ్మె జరిగినా చర్చలకు పిలవలేదని గుర్తు చేశారు. కార్మిక సంఘాలను రద్దు చేసి, లాఠీచార్జీలు, అరెస్టులు చేసిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలూ కార్మికులకు ద్రోహం చేశాయని ఆరోపించారు. ప్రస్తుతం బీజేపీ మాత్రమే కార్మికుల పక్షాన నిలబడి రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల వద్ద సంఘీభావం తెలుపుతోందన్నారు. కార్మికులు ఎవరూ అధైర్యపడి ఆత్మహత్యల వంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు పథకం కింద నెలకు రూ.400 కోట్ల బకాయిలు విడుదల చేయాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను శాశ్వతం చేయాలని, అద్దె బస్సు డ్రైవర్లను సంస్థలో విలీనం చేయాలని కోరారు. ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకుని ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీకి అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అణచివేత రాజకీయాలు మానుకుని కార్మికులతో చర్చలు జరిపి డిమాండ్లు నెరవేర్చాలని, లేదంటే బీజేపీ పోరాటం మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కూడా 50 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 24**



సింగరేణియాజమాన్యానికి విశ్రాంత ఉద్యోగుల విజ్ఞప్తి 30 నుండి 35 సంవత్సరాలు తమ రక్తాన్ని చమట మార్చి సింగరేణి తల్లికి సిరులు అందించి భారత దేశానికి వేగులు అందించి గతంలో సింగరేణి దీ×ఖీ= కు రిఫరల్ అయిన సందర్భంలో అప్పటి ఆన్ రోల్ కార్మికులు , ఇప్పటి సింగరేణి విశ్రాంత ఉద్యోగులు నష్టాల బారిన పడిన సింగరేణి సంస్థ ను ఎంతో కష్టపడి లాభాల బాట లోకి తీసుకొచ్చి సింగరేణి అభివృద్ధి కి మరియు ఈనాడు వేలకోట్ల రూపాయలు లాభాలు రావడానికి విశేషంగా కృషి చేసి పుట్టెడు బండ కింద తమ బతుకులు ఎల్లడిసి పదవి విరమణ పొందిన చాలి చాలని కోల్ మైన్స్ పెన్షన్ తో అర్ధ ఆకలితో బతుకులు ఎల్లదిస్తున్న , రోగాలు నొప్పులు వస్తే సరి అయిన వైద్య సౌకర్యాలు కూడా పొందని సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కూడా 50 లక్షల వరకు ప్రమాద బీమా, సహజ మరణానికి కూడా 10 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించాలని సింగరేణి యాజమాన్యాన్ని , జవీణ డాక్టర్ బుద్ద ప్రకాష్ జ్యోతి గారిని మంచిర్యాల జిల్లా కేంద్రంలో 51 వ డివిజన్ లక్ష్మి నగర్ కాలనీ లో జరిగిన జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం సింగరేణి కంపెనీ కి విజ్ఞప్తి చేసినది. అదే విధంగా దేశంలో ఎక్కడ లేని విధంగా మొదటి సారిగా ఇలాంటి భీమా పథకం సింగరేణి లో అమలు చేయడం పట్ల సింగరేణి జవీణ డాక్టర్ బుద్దా ప్రకాష్ జ్యోతి గారికి మరియు ఈ భీమా పథకానికి సహకరిస్తున్న నాదీ× యాజమాన్యానికి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నం. సింగరేణి లోని 5 జాతీయ కార్మిక సంఘాలు మరియు కోల్ బెల్ట్ లోని ఎంపీ లు , ఎంఎల్ఏ లు మరియు మన తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల కుటుంబాలకు కూడా ప్రమాద బీమా 50 లక్షలు , సహజ మరణానికి 10 లక్షల వరకు చెల్లించే విధంగా సింగరేణి యాజమాన్యనీతో మాట్లాడి మాకు కూడా భీమా సౌకర్యం కల్పించే విధంగా కృషి చేయగలరని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న , ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, నాయకులు గూడ రాజిరెడ్డి , ఎం సత్యనారాయణ, గోపతి లక్ష్మణ్ , అడిచర్ల రాజేశం , బాపు తదితరులు పాల్గొన్నారు. వర్ధిలాలి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యత వర్ధిలాలి .



## కుట్టు శిక్షణలో నైపుణ్య మహిళా సోదరీమణులకు సర్టిఫికెట్ ప్రదానం

**(అరికిల్ల జయకుమార్ ,ప్రజా తీర్పు మంచిర్యాల మండల్) ఏప్రిల్ 24**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మెప్మా, మంచిర్యాల కార్యాలయంలో ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ (తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్) హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెప్మా సహకారంతో మహిళలకు ఉపాధి అవకాశం కల్పించడం కొరకు వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి. 4 రోజుల కుట్టు శిక్షణలో నైపుణ్య పెరుగుదల ప్రోగ్రామ్. క్రింద శిక్షణ పూర్తి చేసుకున్న మహిళా సోదరీమణులకు సర్టిఫికెట్ ప్రదానోత్సవానికి మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య తో పాటు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ దర్ని మధుకర్ , డిప్యూటీ మేయర్ శ్రీమతి సళ్ళ రమ్య మహేష్ హాజరై సర్టిఫికెట్లు అందచేయడం జరిగింది. జిల్లా నలుమూలల నుండి విచ్చేసి శిక్షణ పూర్తి చేసుకున్న మహిళా సోదరీమణులు ఉద్దేశించి మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,మంచిర్యాల గౌరవ శాసన సభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఏ సంక్షేమ కార్యక్రమాలను తీసుకున్న మొట్టమొదటగా మహిళలే లబ్ధిదారులుగా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని,మహిళలకు అన్ని రకాలుగా చేదోడు వాదోడుగా ఉండడానికి వారికి ఆర్థికంగా ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు కార్యక్రమాలు చేపడుతుందని ,అలాగే కుట్టు మిషన్ నైపుణ్యత పెంపు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళా సోదరీమణులు ప్రభుత్వ స్కూల్ యూనిఫాం లు కుట్టి ఆర్థికంగా ఎదగడానికి తోడ్పాటు ఇస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు మెప్మా,మంచిర్యాల అధికారులు,ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ సభ్యులు,డ్వాక్రా సంఘాల ప్రతినిధులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం అభ్యర్థుల ఇంటర్వ్యూలు

**రామడుగు, ఏప్రిల్24 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూ ప్రక్రియను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 171 దరఖాస్తులు అందగా, అందులో 120 మంది అభ్యర్థులు హాజరై తమ వివరాలను సమర్పించారు. ఇంటర్వ్యూ కార్యక్రమాన్ని అధికారులు సమగ్రంగా నిర్వహిస్తూ అభ్యర్థుల అర్హతలను పరిశీలించారు. రుణాల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరి, ఎంపీఓ శ్రవణ్ కుమార్, వెటర్నరీ డాక్టర్, అగ్రికల్చర్ ఆఫీసర్, ఏపీయం ఐకేపీ ప్రతినిధులు, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి సమాచారం నమోదు... మన అందరి ప్రథమ కర్తవ్యం..

### జనగణనలో ప్రజలంతా పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు, కరీంనగర్, ఏప్రిల్ 24)**




"మన జనాభా గణన -- మన అభివృద్ధి" అనే నినాదంతో జనాభా గణన 2027కు సంబంధించి ఏర్పాటు చేసిన అవగాహన ఫ్లెక్సీలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, జనాభా గణన దేశంలో అతిపెద్ద ప్రజల భాగస్వామ్య కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రతి ఇంటి సమాచారం నమోదు చేసుకోవడం అందరి ప్రథమ కర్తవ్యం అని స్పష్టం చేశారు. ప్రజలంతా పెద్ద ఎత్తున ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. జనాభా గణన తొలి దశ మే 11 నుంచి జూన్ 9 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ దశలో ఎన్యూమరేటర్లు ఇండ్ల జాబితా, గణన చేపడతారని వివరించారు. దీనికి ముందు ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ప్రజలు స్వీయ గణన చేయాలని సూచించారు. దీనికోసం (ఒవ.ఌవఅంబం.స్రశీజ.అఅ) వెబ్‌సైట్‌ను సందర్శించి స్వీయ గణన ఐడి పొందాలని తెలిపారు. అనంతరం ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు ఆ ఐడిని తెలియజేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలు, సందర్శకులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనాభా గణన విజయవంతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి రాం దత్తా రెడ్డి, జిల్లా సెన్సస్ అధికారి తిరుపతి పాల్గొన్నారు.



## పంచవటి కాలనీలో బుగ్గ మల్లేష్ దంపతుల 35వ వివాహ వార్షికోత్సవం ఘనంగా

**(మొక్క ఉపేందర్ ప్రజా తీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఏప్రిల్ 24**

మేడ్చల్ జిల్లా జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్ పీర్జాదిగూడ మేడిపల్లి పంచవటి కాలనీలో తెలంగాణ రాష్ట్ర మరుగుజ్జు సంఘం అధ్యక్షులు బుగ్గ మల్లేష్ సతీమణి అరుణ 35 సంవత్సరాల వివాహ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిథులుగా14 వార్డు మాజీ కార్పొరేటర్ బుచ్చి యాదవ్, బుగ్గ బిక్షపతి సతీమణి లు హాజరై పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సమితి నాయకులు, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సంఘం జేఏసీ నాయకుడు మొక్క ఉపేందర్, ఈ కార్యక్రమంలో మరుగుజ్జు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోదాల అరుణ సైదులు, తెలంగాణ రాష్ట్ర మరుగుజ్జు సంఘ నాయకులు అందరూ పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, గణేష్, శ్రీనివాసు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలకు గొప్పలు... సింగరేణికి అప్పులు

**(దండే భూమన్న, ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 24**




సంస్థకు రావాల్సిన బకాయిల లో చెల్లించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వంగా విద్యుత్ సంస్థల ముఖ్య కేంద్రమైన విద్యుత్ సౌదా వద్ద భారీ నిరసన కార్యక్రమంలో విజయవంతం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్ను ఈరోజు ఖఖ 5 గనిపై సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా కార్మికుల సమస్యల్లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియుగా పనిచేస్తూ యాజమాన్యంపై పోరాడుతున్న తీరును గమనించిన పలువురు కార్మికులు ఏరియాలో చేరగా కందువాకర్ పై ఆహ్వానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తమ పేరు కోసము లాభాలను గొప్పగా చూపించిన ప్రభుత్వ ప్రజాప్రతినిధులు సంస్థకు ఇతర ప్రభుత్వ రంగ సంస్థల నుండి రావాల్సిన బకాయిలు పేరుకుపోతుంటే వాటిపై అంతే గొప్పగా ఎందుకు చెప్పడం లేదని దానివల్ల సంస్థకు రావాల్సిన బకాయిలు పేరుకుపోయి ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోయి, జీతాల కోసం బ్యాంకులో చుట్టూ తిరుగుతుందన్నారు. ఇప్పటివరకు వినతి పత్రాలు తీసుకున్న ప్రభుత్వ ప్రజాప్రతినిధులు ఒక్కరూ సంస్థ బకాయిలపై స్పందించకపోగా చివరకు అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్తావించకపోవడం చాలా దారుణం అన్నారు. డబ్బులు లేక కార్మికులకేమో నాణ్యమైన పనిముట్లు, బూట్లు, ఇవ్వకపోవడం వల్ల పని స్థలాల్లో ఇబ్బందులు పడుతున్నా, కార్మికులు మెరుగైన ఉత్పత్తి సాధిస్తు ఆరోగ్య ఇబ్బందులకు గురవుతుంటే న్యాయంగా జరగాల్సిన మెడికల్ బోర్డును ఆపి సీనియర్ కార్మికులను మరింత మానసిక కుంగుబాటుకు గురి చేస్తున్నారని, తెలంగాణ ఇంక్రిమెంట్ను మస్టర్ కు ముడిపెట్టి రికవరీ చేసే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. విద్యుత్ సౌధ వద్ద జరిగే ధర్నాతో కదలిక లేకపోతే త్వరలో ప్రజాప్రతినిధుల కూడా సెగ తాకిస్తామని అన్నారు. మరోవైపు కోల్ ఇండియాలో ఇటీవల జరిగిన స్టాండర్డ్ డైజేషన్ సమావేశంలో ఉద్యోగాలు పోగొట్టేలా యాజమాన్యం చేస్తున్న ప్రతిపాదనను కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని, ఇదే కోవలో సింగరేణిలోను మెడికల్ బోర్డు ఆపిన తీరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బొగ్గు కార్మికుల పట్ల ఒకే విధమైన వైఖరితో ఉన్నారని అన్నారు వేజ్ బోర్డు కమిటీ ఇప్పటికే ప్రకటించాల్సి ఉన్న ఇప్పటివరకు బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లను బూచిగా చూపెడుతూ వేజ్ బోర్డు ఆపే ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. త్వరలో సంస్థ పరిరక్షణ కోసం ఏప్రిల్ లో సమ్మె చేస్తామని చెప్పి మళ్లీ వాయిదాలు వేయడం సరికాదని ఇప్పటికైనా అన్ని కార్మిక సంఘాల తో కలిసి ఐక్యవేదికను ఏర్పాటు చేసి పెద్దన్న పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ రాజేందర్ బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి, ఉపాధ్యక్షులు జడల.ప్రవీణ్, లింగాల.సత్యనారాయణ, పిట్ ఇన్చార్జి సంకె.వెంకటేష్, పిట్ సెక్రటరీ భద్రి.ఆదర్శ్, అసిస్టెంట్ సెక్రటరీ చీకటి.వంశీ, మైనింగ్ ఇన్చార్జి బండారి.తిరుపతి, దొండ.నవీన్, రాజు, ఏరియా ఆర్గనైజర్ బాసబోయిన కుమారస్వామి, సోషల్ మీడియా ఇన్చార్జి భేతి.భరత్ మరియు గని కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రేచపల్లిలో ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు

**సారంగాపూర్, ఏప్రిల్24 (ప్రజాతీర్పు)**

ప్రజాస్వామ్యానికి గ్రామపంచాయతీ పునాది వంటిదని, ఆ వ్యవస్థ బలంగా ఉన్నప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని గ్రామ సర్పంచ్ బాస మహేష్ పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24న దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామపంచాయతీలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాస మహేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. గ్రామ పాలకవర్గానికి చెందిన వార్డు సభ్యులు, సిబ్బంది మరియు గ్రామంలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా, ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాస మహేష్ చేతుల మీదుగా ట్రైనింగ్ పూర్తి చేసుకున్న గ్రామ వార్డు మెంబర్లకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సంతోష్ రావు, కారోబార్ రంజిత్, ఎలక్ట్రీషియన్ పులి మల్లేష్, వార్డు మెంబర్లు బందెల రవి, మోతుకూరి రమేష్, భైరవేణి మహేష్, భైరవేణి శోభ జగన్, భోదనపు ఆనంద మహేష్, జుంబర్తి జమున కృష్ణ, చెన్నవేణి జల రాజేశం, అంగనవాడీ టీచర్లు నూతుల జమున, మోతుకూరి స్వప్న, ఎర్ర శారద, సొల్లు డెజిపాల, ఎడమల జమున, హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎమ్ భూక్యా శారద, ఆశా వర్కర్లు మంగ, లలిత, మహిళా సంఘం వీఓ ఎరుకొండ పద్మ, బుర్ర సతీష్ తదితరులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి పంచాయతీ వ్యవస్థ కీలకమని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.

## హిందూ సమ్మేళన సమితి కార్యవర్గ నియామకం

**(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) ఏప్రిల్ 24**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గొడిశెలపేట గ్రామంలో ఆర్ఎస్ఎస్ శతజయంతి సందర్భంగా గ్రామంలో కార్యక్రమం నిర్వహించ తలపెట్టిన సందర్భంగా నూతనంగా గ్రామ "హిందూ సమ్మేళన సమితి" గ్రామ శాఖ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గ నియామక సమావేశానికి గ్రామంలోని యువకులు, మాతలు, గ్రామ పుర ప్రముఖులు పాల్గొని కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బద్రి చంద్రయ్య , ప్రధాన కార్యదర్శిగా బొద్దుల నాగరాజు యాదవ్, కోశాధికారిగా చిప్ప రవి లతోపాటు సహాయ కార్యదర్శులు , ఉపాధ్యక్షులు , ప్రచార కార్యదర్శులు, మహిళ కార్యదర్శులుగా పలువురు సభ్యులతో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో, మే 5 న సాయంత్రం గొడిశెలపేట గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం (హనుమాండ్ల గుడి) వద్ద హిందూ సమ్మేళన ఉత్సవం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సమ్మేళనంలో గ్రామస్తులందరితోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ పాల్గొని ఆధ్యాత్మిక భావనతో, ఐకమత్యంతో, ఒకే సంస్కృతి ఒకే భావజాలంతో, గడప లోపలే కులం గడప దాటితే హిందువులం, ప్రియ బంధువులం అనే నినాదంతో, ఐకమత్యంతో అందరిని కలుపుకుపోయి మన యొక్క ఐక్యతను, సామాజిక సామరస్యతను చాటడానికి ఈ ఉత్సవం ఒక వేదికగా నిలుస్తుందని ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



## ఎన్యూమరేటర్లకు ప్రత్యేక శిక్షణ ప్రారంభం

**రామడుగు, ఏప్రిల్24 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండలంలో రాబోయే జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ రాజేశ్వరి తెలిపారు. మండల పరిధిలోని వెదిర గ్రామ శివారులో ఉన్న ఆల్ఫోర్స్ పాఠశాలలో ఈ శిక్షణా తరగతులు దశల వారీగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఏప్రిల్ 24 నుంచి 26 వరకు, తిరిగి ఏప్రిల్ 28 నుంచి 30 వరకు, అలాగే మే 2 నుంచి 4 వరకు కొనసాగనుంది. జనగణన దేశ అభివృద్ధికి కీలకంగా ఉండే ప్రక్రియ కావడంతో ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా సేకరించడం అత్యంత అవసరమని తహసీల్దార్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో సాంకేతికతకు ప్రాధాన్యం పెరిగిన నేపథ్యంలో మొబైల్ యాప్ ద్వారా డేటా సేకరణ విధానంపై ఎన్యూమరేటర్లకు ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నారు. కుటుంబ సభ్యుల వివరాలు, సామాజిక ఆర్థిక సమాచారం నమోదు సమయంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సేకరించిన సమాచారం నాణ్యతే జనగణన విజయాన్ని నిర్ణయిస్తుందని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా, సూపర్వైజర్లు తమ పరిధిలోని ఎన్యూమరేటర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. ప్రతి దశలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే జనగణన ప్రక్రియ సాఫల్యం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ సాయితేజ, గిర్దావర్ కమలేశ్వర్, జీపీఓలు జీవన్, సాయికిషోర్‌తో పాటు మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.




## పోచమ్మ దేవాలయం పునరుద్ధరణ

**హుస్నాబాద్, ఏప్రిల్24 (ప్రజాతీర్పు)**

హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి గ్రామంలో ప్రాచీన పోచమ్మ దేవాలయాన్ని శుక్రవారం పునరుద్ధరించడానికి పనులు ప్రారంభించారు. కాగా ప్రాచీనమైన ఈ దేవాలయం తోటపల్లిలో ఎంతో ప్రసిద్ధి చెందింది. కాగా దాత బొంపల్లి రామారావు ఇస్తున్న సహకారంతో నిర్మాణ పనులు చేపట్టడం గమనార్హం. పోచమ్మ దేవాలయాన్ని పునరుద్ధరించడానికి ముందుకు వచ్చిన దాత రామారావును తోటపల్లి సర్పంచ్ బంక లక్ష్మీ చందు మరియు వార్డు మెంబర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. తోటపల్లి గ్రామంలో పోచమ్మ దేవాలయం పనులు ప్రారంభించడంతో గ్రామస్తుల్లో సంతోషం నెలకొంది. కొన్ని శతాబ్దాల నాటి ఈ దేవాలయాన్ని పునర్ వ్యవస్థీకరించి అందుబాటులోకి తీసుకొస్తున్న తరుణంలో గ్రామ ప్రజలు సంతోషాన్ని వెలిబుచ్చారు.

## ఘనంగా శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథులుగా సింగిరెడ్డి పద్మారెడ్డి, కొత్త కిషోర్ గౌడ్

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఏప్రిల్ 24**




మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వివేకలలో ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2026 -27 విద్యా సంవత్సరం వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పేద, మధ్య తరగతి విద్యార్థులకు అత్యుత్తమ విద్యా బోధన చేస్తూ తక్కువ కాలంలోనే పలుచోట్ల నూతన శాఖలను ఏర్పాటుచేసి అందరి ఆదరాభిమానాలను పొందుతూ విజయవంతంగా నడిపిస్తున్న శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యానికి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో 'ల్యాండ్ మాఫియా' పంజా?

- సామాన్యుల కష్టార్జితానికి రక్షణ ఏది?
- అమ్మినవారే అక్రమార్కులతో చేతులు కలిపి మోసం!
- సర్వే నెంబర్ల మాయాజాలంతో భూ కబ్జాకు యత్నం!
- హైకోర్టును ఆశ్రయించిన కొనుగోలుదారులు!

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, ఏప్రిల్ 14 (ప్రజా తీర్పు )**

కష్టపడి సంపాదించిన రూపాయి రూపాయి కూడబెట్టి, రిటైర్మెంట్ తర్వాతో లేదా పిల్లల భవిష్యత్తు కోసమో కొనుక్కున్న ఆస్తికి రక్షణ లేకుండా పోతోంది. చట్టంలోని లొసుగులను, అధికారుల ఉదాసీనతను ఆసరాగా చేసుకుని అశ్వారావుపేటలో ల్యాండ్ మాఫియా గద్దల్లా పొంచి ఉంది. తాజాగా వెలుగులోకి వచ్చిన ఓ భూ వివాదం స్థానికంగా కలకలం రేపుతోంది.

### అసలేం జరిగింది?

?అశ్వారావుపేటకు చెందిన గొల్లపల్లి రామతులసి, చిలుకుబత్తుల నరసింహారావు అనే వ్యక్తులు 2015లో సర్వే నెంబర్ 1244/3 లోని 14 కుంటల భూమిని దండాబత్తుల వెంకట కృష్ణ వద్ద రూ. 18.20 లక్షలకు చట్టబద్ధంగా కొనుగోలు చేశారు. అప్పట్లో రెవెన్యూ యంత్రాంగం వీరికి పొజిషన్ సర్టిఫికేట్లు కూడా జారీ చేసింది. ?అయితే, భూమి విలువ పెరగడంతో అమ్మిన వారే కక్కుర్తి పడి, స్థానిక అక్రమార్కులతో చేతులు కలిపారు. సర్వే నెంబర్ 1244/5 పేరుతో కొత్త డ్రామాకు తెరలేపి, బాధితుల భూమి 1244/3 దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని కొనుగోలుదారులు ఆరోపిస్తున్నారు.

### అధికారుల అండతోనే అక్రమ రిజిస్ట్రేషన్లు?



ల్యాండ్ మాఫియా పథకం ప్రకారం సర్వే నెంబర్లను మారుస్తూ, లంచగొండి అధికారుల సహకారంతో అక్రమ రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. గత 11 ఏళ్లుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నా, తీర్పులు అనుకూలంగా వచ్చినా క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కారం కాకపోవడం వెనుక పెద్ద తలకాయల హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ వివాదం హైకోర్టులో కేసు నం. 47/2026 నడుస్తోంది.

### కొనుగోలుదారుల ఆవేదన

మేము ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉండి కష్టపడి సంపాదించిన డబ్బుతో ఈ భూమి కొన్నాం. అన్ని ఆధారాలు మా దగ్గర ఉన్నా, అక్రమార్కులు సర్వే నెంబర్ల మాయాజాలంతో మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అమ్మిన వారే అక్రమార్కుల పక్షాన చేరి మమ్మల్ని మోసం చేస్తున్నారు. ప్రభుత్వం, పోలీసులు స్పందించి మా భూమి మాకు దక్కేలా చూడాలని గొల్లపల్లి రామతులసి, చిలుకుబత్తుల నరసింహారావు లు కోరుతున్నారు. తక్షణ చర్యలు అవసరం ?అశ్వారావుపేటలో వేళ్లూనుకున్న ల్యాండ్ మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత రెవెన్యూ మరియు పోలీస్ యంత్రాంగంపై ఉంది. డబ్బులు చెల్లించి హక్కులు పొందిన సామాన్యులకు అన్యాయం జరిగితే, వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, క్షేత్రస్థాయిలో పక్కాగా సర్వే నిర్వహించి, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, భూమి కొనుగోలుదారులు కోరుతున్నారు.

### రెవెన్యూ పోలీస్ అధికారులకు ఫిర్యాదు!

2015వ సంవత్సరంలో దండ బత్తుల వెంకటకృష్ణ వద్ద నుండి కొనుగోలు చేసిన 14 గుంటల భూమిలో 1244/3 సర్వే నెంబర్ కు సంబంధంలేని సోమిశెట్టి నరసింహారావు, బత్తిని పార్థసారథి లు మా భూమి లోకి అక్రమంగా చొరబడ్డారని లెవెలింగ్ ట్రాక్టర్ తో మా భూమి లోకి ప్రవేశించి పనులు చేయడం చట్టరీత్యా నేరమని, వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని గొల్లపల్లి రామ తులసి లక్ష్మీ నరసింహ గౌడ్, చిలుకుబత్తుల నరసింహారావు లు తెలిపారు. 2015 మే 25 న 14 కుంటల భూమిని మాకు అమ్మి స్వాధీన పరిచి ఇప్పుడు వేరే వారికి కొమ్ముకాస్తున్న దండా బత్తుల వెంకటకృష్ణ పై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామని వారు తెలిపారు.

### హైకోర్టును ఆశ్రయించిన కొనుగోలుదారులు

1244/3 సర్వే నెంబరులో 14 కుంటల భూమిని మాకు అమ్మి స్వాధీనపరిచి 18లక్షల ఇరవై వేలు డబ్బులు తీసుకుని అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న దండాబత్తుల వెంకట కృష్ణ పై హైకోర్టులో కేసు వేశామని, ఎవరికైనా సందేహాలు ఉంటే హైకోర్టులో తేల్చుకోవాలని, మా భూమి లోకి వచ్చి వివాదాలు సృష్టిస్తే చూస్తూ ఊరుకునేది లేదని గొల్లపల్లి రామ తులసి లక్ష్మీనరసింహ గౌడ్, చిలుకుబత్తుల నరసింహారావు లు స్పష్టం చేశారు.

# బెంగళూరు టాప్ షో

**బెంగళూరు టాప్ షో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు సొంతగడ్డపై మరోసారి సత్తాచాటింది. శుక్రవారం ఆ జట్టు చిన్నస్వామి వేదికగా గుజరాత్ టైటాన్స్‌ను 5 వికెట్ల తేడాతో చిత్తుచేసి ఈ సీజన్‌లో ఐదో విజయాన్ని నమోదుచేసింది.**



## గుజరాత్‌పై సునాయాస విజయం
## కోహ్లీ, పడిక్కల్ మెరుపులు
## సాయి శతకం వృథా

డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు సొంతగడ్డపై మరోసారి సత్తాచాటింది. శుక్రవారం ఆ జట్టు చిన్నస్వామి వేదికగా గుజరాత్ టైటాన్స్‌ను 5 వికెట్ల తేడాతో చిత్తుచేసి ఈ సీజన్‌లో ఐదో విజయాన్ని నమోదుచేసింది. జీటీ నిర్దేశించిన 206 పరుగుల ఛేదనను ఆర్‌సీబీ మరో ఏడు బంతులుండగానే దంచేసింది. విరాట్ కోహ్లీ (44 బంతుల్లో 81, 8 ఫోర్లు, 4 సిక్సులు), దేవ్‌దత్ పడిక్కల్ (27 బంతుల్లో 55, 2 ఫోర్లు, 6 సిక్సులు) మెరుపులు మెరిపించారు. అంతకుముందు సాయి సుదర్శన్ (58 బంతుల్లో 100, 11 ఫోర్లు, 5 సిక్సులు) వరుసగా మూడో సీజన్‌లోనూ శతకం బాదడంతో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన టైటాన్స్ నిర్ణీత ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 205 రన్స్ చేసింది. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో ఆర్‌సీబీ 10 పాయింట్లతో రెండో స్థానానికి చేరగా నాలుగో ఓటమితో జీటీ ఏడో స్థానానికి పడిపోయింది.

### కోహ్లీ, పడిక్కల్ మెరుపులు

లక్ష్య ఛేదనలో కోహ్లీ, పడిక్కల్ దూకుడుతో బెంగళూరు విజయం ఆ జట్టు ఇన్నింగ్స్ 14 ఓవర్లలోపే దాదాపు ఖరారైంది. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడిన జాకబ్ బెతెల్ (14) విఫలమైనా కోహ్లీ, పడిక్కల్ ద్వయం రెండో వికెట్‌కు 59 బంతుల్లోనే 115 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి డిఫెండింగ్ చాంపియన్ విజయానికి బాటలు పరిచారు. సిరాజ్ తొలి ఓవర్లో ఇంకా ఖాతా తెరువకముందే కోహ్లీ ఇచ్చిన క్యాచ్‌ను మిడ్ వికెట్ వద్ద వాషింగ్టన్ జారవిడువటం టైటాన్స్ కొంపముంచింది. ఆ తర్వాత కోహ్లీ.. పడిక్కల్ అండతో ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు. పవర్ ప్లేలో 58/1తో ఉన్న ఆ జట్టు తర్వాత జోరు పెంచింది. కోహ్లీ ద్వయం.. రషీద్, ప్రసిద్ధ్‌ను లక్ష్యంగా చేసుకోవడంతో పది ఓవర్లకు ఆ జట్టు 118/1తో పటిష్టమైన స్థితిలో నిలిచింది. 30 బంతుల్లో కోహ్లీ, 27 బంతుల్లో పడిక్కల్ హాఫ్ సెంచరీలు పూర్తయ్యాయి. అయితే ఛేదన దిశగా సాఫీగా సాగుతున్న ఆర్‌సీబీ.. నాలుగు ఓవర్ల వ్యవధిలో పడిక్కల్, కోహ్లీ, జితేశ్ శర్మ (10), కెప్టెన్ రజత్ (8)వికెట్లను కోల్పోయినా కృనాల్ (23లి), డేవిడ్ (10లి) లాంఛనాన్ని ముగించారు.

### సాయి నిలకడ

టైటాన్స్ ఇన్నింగ్స్‌లో భారీ మెరుపులేమీ లేకపోయినా సాయి వేగంగా ఆడుతూ రన్‌రేట్‌ను 10కి తగ్గకుండా చూసుకోవడంతో ఆ జట్టు ప్రత్యర్థి ఎదుట పోరాడగలిగే స్కోరును ఉంచగల్గింది. గిల్ 13 ఓవర్ల దాకా క్రీజులో ఉన్నా అతడు బ్యాట్ ఝుళిపించకపోయినా మరో ఎండ్‌లో సాయికి పూర్తి సహకారం అందించాడు. పవర్ ప్లేలో భువీ, రసిఖ్ ఓవర్లలో రెండేసి బౌండరీలు కొట్టిన సాయి.. హాజిల్‌వుడ్ బౌలింగ్‌లో 4, 6, 4తో దూకుడు పెంచాడు. షెఫర్డ్ ఓవర్లోనూ సిక్స్‌తో 33 బంతుల్లో అర్ధ శతకాన్ని పూర్తిచేశాడు. గిల్ జోరందుకోకపోయినా కృనాల్ బౌలింగ్‌లో సాయి రెండు సిక్సులతో విరుచుకుపడ్డాడు. సాఫీగా సాగుతున్న టైటాన్స్ ఇన్నింగ్స్‌కు సుయాశ్ షాకిచ్చాడు. 13వ ఓవర్లో అతడు వేసిన గూగ్లీని ఆడబోయిన టైటాన్స్ సారథి.. టైమింగ్ కుదరక పడిక్కల్‌కు క్యాచ్ ఇవ్వడంతో 128 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత అతడే వేసిన 15వ ఓవర్లో నాలుగో బంతికి సింగిల్ తీసిన సాయి.. వరుసగా మూడో సీజన్‌లోనూ సెంచరీ సాధించాడు. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి భారత బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. గతంలో ఈ రికార్డు గేల్ (2011-13) పేరిట ఉండేది. కాగా శతకం తర్వాత సుదర్శన్.. హాజిల్‌వుడ్ ఓవర్లో అతడికే క్యాచ్ ఇచ్చాడు. బట్లర్ రెండు ఫోర్లు, 1 సిక్స్‌తో జోష్ మీదే కనిపించినా భువీ 18వ ఓవర్లో అతడి పనిపట్టడంతో టైటాన్స్ భారీ స్కోరు ఆశలపై నీళ్లు చల్లినైట్టెంది. అయితే కృనాల్ ఆఖరి ఓవర్లో హోల్డర్ (10 బంతుల్లో 23 నాటౌట్, 1 ఫోర్, 2 సిక్సులు) మెరుపులతో ఆ జట్టు స్కోరు 200 రన్స్ మార్కును దాటింది.

### సంక్షిప్త స్కోర్లు

గుజరాత్: 20 ఓవర్లకు 205/3 (సాయి 100, గిల్ 32, భువనేశ్వర్ 1/31, సుయాశ్ 1/36);

బెంగళూరు: 18.5 ఓవర్లకు 206/5 (కోహ్లీ 81, పడిక్కల్ 55, రషీద్ 2/49, సిరాజ్ 1/25)



## టీవీలో బాలయ్య 'అఖండ 2 తాండవం'..
## ఎప్పుడు, ఎక్కడ చూడొచ్చంటే?

వేసవి ఎండలు పెరుగుతున్న వేళ, ప్రేక్షకులకు ఉల్లాసాన్ని కలిగించే వినోదాన్ని పంచేందుకు జీ తెలుగు సిద్ధమైంది. ప్రతి ఇంట్లోనూ అద్భుతమైన సినిమా అనుభూతిని అందించాలనే లక్ష్యంతో, ఈ వేసవిలో 'సమ్మర్ ఎంటర్టైన్మెంట్ బొనాంజా'ను అందిస్తోంది. ఇందులో భాగంగా, బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'అఖండ 2' వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఏప్రిల్ 26వ తేదీ సాయంత్రం 6 గంటలకు మీ జీ తెలుగులో ప్రసారం కానుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. బాలమురళీకృష్ణ (బాలకృష్ణ) కుమార్తె జనని (హర్షాలి మల్హోత్రా) సైంటిస్ట్. శత్రు దేశాలకు సంబంధించిన వ్యక్తులు ఇండియా పై దాడులు చేయడానికి ప్రయత్నం చేస్తూ ఉంటారు. ఈ క్రమంలో జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల క్రమంలో దేశవ్యాప్తంగా ఒక్కసారిగా చోటుచేసుకున్న ఓ అనుకోని ఘటన కలకలం రేపుతుంది.



## పొద్దు తిరుగుడు రైతులను ఇబ్బంది పెడుతున్న రేవంత్ సర్కార్

**బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి వచ్చిమట్ల రవీందర్ గౌడ్**

**హుస్నాబాద్, ఏప్రిల్ 24 (ప్రజాతీర్పు)**

హుస్నాబాద్ మార్కెట్ యార్డులో పొద్దుతిరుగుడు పంట పండించిన రైతులు గత పది రోజుల నుండి కొనుగోలు బంద్ పెట్టడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు. ఒకవైపు వరికి బదులు, ప్రత్యామ్నాయ పంటలు వేయాలని ప్రభుత్వం చెబుతూ కొనుగోలు మాత్రం చేయడం లేదన్నారు. హుస్నాబాద్ మార్కెట్ యార్డులో శుక్రవారం మార్కెట్ సెక్రటరీని అడిగితే కేంద్రం తనవాట కొనుక్కున్నది, రాష్ట్ర ప్రభుత్వం పొద్దు తిరుగుడు ధాన్యం కొనుగోలు పట్ల ఏ విషయం మాట్లాడటం లేదని తెలియజేయడం విస్మయానికి గురి చేసిందన్నారు. దీంతో ఈ విషయాన్ని ఆర్డీవో దృష్టికి బీఎస్పీ పార్టీ పక్షాన తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. ఒకవైపు అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మంత్రి కార్యాలయం పక్కకే రైతులు ఇబ్బంది పడుతున్న పట్టించుకోరా? అని ప్రశ్నించారు. పొద్దుతిరుగుడు పంటను కొనుగోలు చేయాలని లేనిచో బీఎస్పీ పక్షాన ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన

**సిద్దిపేట జిల్లా హుస్నాబాద్, ఏప్రిల్ 24 (ప్రజాతీర్పు)**




హుస్నాబాద్ లో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలంటూ వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పిస్తున్న విషయం విధితమే. కాగా ట్రాఫిక్ కానిస్టేబుల్ మొగిలి నాయక్ హ్యాండ్ మైక్ ద్వారా పాట రూపంలో ప్రధాన కూడళ్లలో వాహనాదారులకు అవగాహన కల్పిస్తు వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. హ్యాండ్ మైక్ లో వేగం కన్నా ప్రాణం మిన్న అంటూ పాడిన ప్రత్యేక పాటతో ట్రాఫిక్ నిబంధనలు తెలియజేశారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనంపై ఇద్దరు కంటే ఎక్కువ మంది వెళ్ళరాదని, విధిగా వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచించాడు. ట్రాఫిక్ రూల్స్ పై వినూత్నంగా అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ మొగిలి నాయక్ ప్రచారం పలువురిని ఆకట్టుకుంది.

## నేడు మహేశ్వరంలో జరిగే హిందూ సమ్మేళనానికి ఆహ్వానం

**(వైయాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 24**




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంమహేశ్వరం ప్రాంతంలో హిందూ సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో నిర్వహించబడుతున్న మహేశ్వరం లో జరిగే హిందూ సమ్మేళనం కార్యక్రమానికి భక్తులు, ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఈ సమ్మేళనం ద్వారా సమాజంలో ఐక్యత, సాంప్రదాయాల పరిరక్షణ, ధార్మిక చైతన్యం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి ఆధ్యాత్మిక ప్రముఖులు, పండితులు, సామాజిక నాయకులు పాల్గొని ధర్మం, సంస్కృతి, దేశభక్తి వంటి అంశాలపై ప్రసంగాలు చేయనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, యువతకు మార్గదర్శక కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయని తెలిపారు. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో ఇటువంటి సమ్మేళనాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అందువల్ల మహేశ్వరం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## గ్రామ స్వరాజమే దేశానికి బలం = సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ

**(వైయాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 24**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామంలో.. సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ జనార్దన్ గౌడ్, వార్డు సభ్యులు తిరుమలి యాదయ్య, బొజ్జం మల్లేష్, శివకుమార్, మంగ రాధిక, గ్రామ పెద్దలు బక్కని రవి మాదిగ మహేందర్, అశోక్, రాజు, నవీన్, రాఘవేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020